



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 108 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 28 డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-



## ముంబై మారణహోమం మాస్టర్ మైండ్ మృతి



**లాహోర్ :** పాకిస్తాన్‌కు చెందిన కరడగట్టిన లష్కరే తొయిబా ఉగ్రవాది హాఫీజ్ అబ్దుల్ రెహ్మాన్ మక్కి.. మరణించాడు. గుండెపోటుతో అతను మృతి చెందాడు. ఈ విషయాన్ని పాకిస్తాన్‌కు చెందిన సమా టీవీ వెల్లడించింది. ఈ మేరకు ప్రత్యేక కథనాలను ప్రసారం చేసింది. యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసిన 26/11 ముంబై దాడులకు ప్రధాన సూత్రధారి హాఫీజ్ అబ్దుల్ రెహ్మాన్ మక్కి. లష్కరే తొయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు స్వయానా బావమరిది. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతని శరీరంలో షుగర్ లెవెల్స్ క్షీణించాయి. దీనితో లాహోర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటోన్నాడు. అదే సమయంలో తీవ్ర గుండెపోటుకు గురి అయ్యాడని సమా పేర్కొంది. 26/11 ముంబై దాడులకు ప్రధాన సూత్రధారిగా మిగతా 2లో..

## ఓ గొప్ప మార్గదర్శకుడిని కోల్పోయాం

### మన్మోహన్‌కు సోనియా గాంధీ నివాళి



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వివేకానికి, వినయానికి ప్రతిరూపమైన ఓ గొప్ప నాయకుడిని, మార్గనిర్దేశకుడిని కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని సోనియా గాంధీ అన్నారు. మన్మోహన్ దూరదృష్టితో దేశంలోని లక్షలాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు విరిశాయని అన్నారు. ఆయన లేని లోటు పార్టీకి, దేశానికి పూడ్చలేనిదాని, వ్యక్తిగతంగా తాను ఓ స్నేహితుడిని, తత్వవేత్తను, మార్గదర్శకుడిని కోల్పోయానని సోనియా గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. గొప్ప రాజనీతిజ్ఞుడిగా ప్రపంచ వ్యాప్తంగా మన్ననలు పొందారని సోనియా గాంధీ గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ సింగ్ వ్యక్తిగతంగానే సౌమ్యుడే అయినప్పటికీ మిగతా 2లో..

## యూనివర్శిటీలకు ట్రంప్ టెన్షన్

### క్యాంపస్ నుంచి సీరియస్ రిక్వెస్ట్!



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్.. వచ్చే ఏడాది జనవరి 20న ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సమయంలో అమెరికాలోని యూనివర్శిటీలు, కళాశాలలకు కొత్త టెన్షన్ స్టార్ట్ అయ్యిందని అంటున్నారు. ఈ నేపథ్యంలో పలు విద్యాసంస్థలు.. వింటర్ విరామం నుంచి ముందుగానే క్యాంపస్ కు తిరిగి రావాలని రిక్వెస్టులు కాస్త సీరియస్ గానే చేస్తున్నట్లు చెబుతున్నారు. అవును... అమెరికాలోని యూనివర్శిటీలు, కాలేజీలకు ట్రంప్ టెన్షన్ మొదలైందని అంటున్నారు. అంతర్జాతీయ విద్యార్థుల విషయంలో ట్రంప్ సరికొత్త నిబంధనలు ఎలా ఉంటాయనే దానిపై తీవ్ర చర్చ జరుగుతున్న మిగతా 2లో..

## కేబినెట్ నుంచి నలుగురు ఔట్

### చంద్రబాబు సంచలన నిర్ణయం



*ఆంధ్రప్రదేశ్‌లో కూటమి సర్కార్ ఏర్పాటై దాదాపు ఆర్నెళ్లు దాటింది. దాంతో సీఎం చంద్రబాబు తన కేబినెట్‌లోని మంత్రులకు మార్కులు వేస్తున్నారు. మంత్రిగా ఎవరెవరి పనితీరు ఎలా ఉంది.. పనిచేయని మంత్రులు ఎవరని నివేదికలు తెప్పించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తన కేబినెట్‌లో సరిగ్గా పనిచేయని నలుగురు మంత్రులపై వేటు పడే చాన్స్ ఉందని పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఒకరిద్దరూ మంత్రులను సీఎం చంద్రబాబు హెచ్చరించినా.. ప్రయోజనం లేకపోవడంతో వేటు తప్పకపోవచ్చని టాక్ వినిపిస్తోంది. అయితే వీరి స్థానంలో కొత్తవారికి అవకాశం ఇచ్చే ఆలోచన సైతం చేస్తున్నారని చెబుతున్నారు.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రస్తుతం చంద్రబాబు కేబినెట్‌లో మొత్తం 24 మంది మంత్రులు ఉన్నారు. అయితే ఒక్క మంత్రికి మాత్రమే మంత్రివర్గంలో చోటు కల్పించే చాన్స్ ఉండటంతో నాగబాబుతో పూర్తి చేశారు. త్వరలోనే నాగబాబు చేత మంత్రిగా ప్రమాణం చేయిస్తారట. అయితే నాగబాబు ప్రమాణంతో పాటు.. ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావుకు కూడా మంత్రి పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. ఉన్నది ఒకే పదవి కావడంతో ఇద్దరికి ఎలా అవకాశం ఇస్తారని సొంత పార్టీ నేతలే ప్రశ్నలు సంధించికున్నట్టు తెలిసింది. అయితే ప్రస్తుత కేబినెట్‌లో సరిగ్గా పనిచేయని మంత్రులకు ఉద్వాసన పలుతారని పార్టీ పెద్దలు చెప్పడంతో మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు కూడా షాక్ అయ్యారట. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కనీసం ఏడాది కూడా పూర్తవక ముందే మంత్రులకు ఉద్వాసన పలకడం ఏంటని గుసగుసలాడుకుంటున్నారట. ఇదే సమయంలో కేబినెట్ నుంచి ఔట్ అయ్యే మంత్రి ఎవరని ఆరా తీస్తున్నారని సమాచారం. ప్రస్తుతం చంద్రబాబు కేబినెట్‌లో రామచంద్రాపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్ మంత్రిగా కొనసాగుతున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు పట్టుబట్టిమరి ప్రమోషన్ ఇచ్చానా సరిగ్గా పనిచేయడం మిగతా 2లో..

## కడపకు పవన్ కళ్యాణ్

### దాడి ఘటనపై సీరియస్



**కడప, విశ్వంవాయిస్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై జరిగిన దాడి ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, ఈ దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఉన్న జవహర్ బాబుపై వైసీపీ నేత దాడి చేయడం అప్రజాస్వామిక చర్య మండిపడ్డారు. ఇటువంటి దౌర్జన్యాలకు, రౌడీ చర్యలకు కూటమి ప్రభుత్వంలో తావు లేదని పవన్ కళ్యాణ్ తేల్చి చెప్పారు. ఎంపీడీవోపై జరిగిన దాడి గురించి అధికారులతో పవన్ కళ్యాణ్ చర్చించారు. దాడికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత ఎంపీడీవోకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఎంపీడీవోకు, ఆయన కుటుంబానికి ధైర్యం మిగతా 2లో..

## రాజకీయాలపై లోకేష్‌కు పట్టు పెరిగింది !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలుగుదేశంలో ఈ రోజు ఏ నిర్ణయం అయినా లోకేష్ ప్రభావం తప్పని సరిగా ఉంటుందని అంతా అనుకోవడం అంటే అది లోకేష్ కి పార్టీ మీద ఉన్న పూర్తి స్థాయి పట్టు అని అంటున్నారు. నారా లోకేష్ ఒక నాడు పప్పు. ఇపుడు రెడ్ బుక్. ఆయన పేరుతో పాటుగా రెడ్ బుక్ పేరునే విపక్షంలోని వైసీపీ ఎక్కువగా స్మరిస్తోంది అంటే గ్యారంటీగా లోకేష్ బాబు సూపర్ సక్సెస్ ట్రాక్ లో ఉన్నట్లే. 2014 నాటికి తెర చాటున ఉన్న నాయకుడు. 2017లో చూస్తే ఎమ్మెల్సీగా అయి మంత్రి అయిన వారు. 2019లో తొలిసారి ఓటమి చవిచూసి వైసీపీ చేతిలో బాగా ట్రోల్ కాబడిన వారు. అయితే 2024లో మాత్రం లోకేష్ ఏపీ పాలిటిక్స్ లో ఒక బ్రాండ్ గా నిలిచారు. ఎన్నికల ముంగిట స్పష్టం లేకపోతే రెడ్ బుక్ అంటూ ఒక దానిని ప్రవేశపెట్టి విపక్షం షాక్ అయ్యేలా చేయడం అంటే మాటలు కాదు. అది చంద్రబాబు హయాంలోనూ ఆలోచనకు కూడా రాలేదు. విపక్షాన్ని ఎప్పటికప్పుడు కట్టడి చేస్తూ టీడీపీని కూడా మెల్లగా తన కంట్రోల్‌లోకి చినబాబు తెచ్చుకున్నారని ప్రచారం అయితే ఉంది. ఈ మిగతా 2లో..

## కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** హైదరాబాద్ ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా, ఈ వ్యవహారంలో కేటీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఆయనను అరెస్ట్ చేయవద్దన్న ఉత్తర్వులను డిసెంబర్ 31 వరకు పొడిగించింది. కేటీఆర్ దాఖు చేసిన క్యాష్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టు విచారించింది. ఈ మిగతా 2లో..

### పేర్నినాని గోడౌన్‌లో 7577 బస్తాల

## బియ్యం మాయం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ మాజీ మంత్రి పేర్నినాని గోడౌన్ లో బియ్యం మాయం ఘటనలో అసలు లెక్క తేలింది. ముందు వెయ్యి బస్తాలు పోయినట్లు, ఆ తర్వాత 3-4 వేల బస్తాలంటూ భావించినా ఇప్పుడు మిగతా 2లో..

### తగ్గేదేలే.. అంటూ

## తగ్గిన చరిత్ర !

### జగన్ గ్రాఫ్.. @ 2024



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** మరో నాలుగు రోజుల్లో కొత్త సంవత్సరంలోకి అడుగులు వేయనున్నాం. సహజంగానే గత కాలపు అనుభవాలను మననం చేసుకోవడం మిగతా 2లో..

## భారతదేశం గొప్ప ఆర్థిక వేత్తనీ కోల్పోయింది




3

## బాబు ష్యూరిటీ.. బాదుడు గ్యారంటీ అయి పొయింది



3

# ఎడిటర్ వాయిస్

## యుద్ధాలను ఎగదోసిన అమెరికా

పాలస్తీనా ప్రజల ప్రాణాలకు విలువ లేకుండా చేసిన అమెరికా విదేశాంగ కార్యదర్శి బ్లింకెన్ పశ్చిమ ఆసియా చుట్టూ అనేక సార్లు ప్రదక్షిణలు చేశాడు. ఇజ్రాయిల్ - హమాస్ మధ్య కాల్పుల విరమణ జరగాలని శాంతి వచనాలు పలుకుతున్నాడు. కాని, పాలస్తీనా ప్రజల మరణాలు తక్కువ స్థాయిలో ఉండేలా చూడాలని ఇజ్రాయిల్‌ను కోరుతున్నాడు. పాలస్తీనా పౌరుల మరణాలకు విలువ లేకుండా చేసిన వైఖరి అమెరికాది. సౌదీ అరేబియా, ఈజిప్టు, ఖతార్, జోర్డాన్ తదితర అరబ్ దేశాల చుట్టూ తిరుగుతూ ఆ దేశాల పాలకులు తనకు, ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా ఏకం కాకుండా చూసుకుంటున్నాడు. అమెరికా తనకు తానుగా, తన సహచర దేశాలతో కలిసి బాంబులు వేసి లక్షలాది మందిని చంపిన దేశాలు, అమెరికా ప్రోద్భలంతో అంతర్యు ద్ధంలో విచ్ఛిన్నమైన దేశాలు ఏవీ కూడా ఇంత వరకూ బతికి బట్ట కట్టలేదు. 13 సంవత్సరాల క్రితం లిబియా అధ్యక్షుడు గడాఫీని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాల సైన్యాలు, అవి ప్రోత్సహించిన ఉగ్రవాద దళాలు కలిసి వీధుల్లో చంపేశాయి. లిబియాలోని చమురు రంగంపై బహుళ జాతి కంపెనీలకు పట్టు చిక్కింది. కానీ ఆ దేశం ఇంతవరకు స్థిరపడలేదు. ఉగ్రవాద గ్రూపుల మధ్య పదవుల కొట్లాట జరుగుతోంది. 2003లో ఇరాక్‌పై అమెరికా, బ్రిటన్ సైన్యాలు బాంబు దాడులు జరిపి 10 లక్షల మంది పౌరులను చంపాయి. ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని పడగొట్టి ఉరి తీయించాయి. శవాలపై రాబందులు వాలినట్లుగా చమురు నిల్వలపై బహుళజాతి కంపెనీలు వచ్చి వాలాయి. కుక్కలు చింపిన విస్తరిలా తయారైన దేశాన్ని పునర్నిర్మించే బాధ్యత ఆ దేశ పాలకులపై పడింది. ఇప్పటికీ ఆ దేశంలో విస్తారంగా ఉన్న చమురు నిల్వలను బయటకు తీసే పరిస్థితి లేదు. ఆల్‌ఖైదా, తాలిబాన్ ఉగ్ర దాడులను పెంచి పోషించి వాటితో ఆఫ్ఘనిస్తాన్ సోషలిస్ట్ ప్రభుత్వాన్ని పడగొట్టి ఆ దేశ అధ్యక్షుడ్ని నడి వీధిలో ఉరితీయించింది అమెరికా. అదే ఉగ్రవాదం చివరకు ఏకు మేకై తన దేశంలోని న్యూయార్క్‌పై విమానాలతో దాడి చేసింది. దీన్ని తుదముట్టించే పేరుతో ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా, కెనడాల సహకారంతో అమెరికా ఆఫ్ఘనిస్తాన్‌పై దాడి చేసి లక్ష మంది పౌరులను పొట్టన పెట్టుకుంది. అప్పటికే తాలిబాన్ నియంత్రణలో ఆఫ్ఘనిస్తాన్ ఉంది. చివరికి అదే మతతత్వ తాలిబాన్‌కు దేశాన్ని అప్పజెప్పి అమెరికా సైన్యాలు వెనుదిరిగాయి. ఆఫ్ఘనిస్తాన్ మాత్రం ఇంత వరకు కోలుకోలేదు. మత ఛాందసవాదం చేతిలోనే అది మగ్గుతోంది.

గత 20 సంవత్సరాల నుండి ఇరాన్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఎన్ని ప్రయోగాలు చేసినా తాము విజయం సాధించలేకపోయామని అమెరికా విదేశాంగ కార్యదర్శి బ్లింకెన్ వాపోయాడు. ఆయిల్, ఆయుధ కంపెనీల ప్రయోజనాల కోసం అమెరికా తదితర సామ్రాజ్యవాద దేశాలు ఇతర దేశాల విచ్ఛిన్నానికి ఎంతకైనా పాల్పడతాయని ఆచరణలో రుజువైంది. ఉత్తర అమెరికా, యూరప్ దేశాల కూటమి అయిన 'నాటో' రష్యా పొలిమేరల వరకు విస్తరించింది. తాజాగా తన మద్దతుదారు జెలెన్‌స్కీని 2019 ఉక్రెయిన్ ఎన్నికల్లో గెలిపించింది. ఉక్రెయిన్‌ను కూడా నాటోలో చేర్చుకోవాలని ప్రయత్నాలు మొదలు కావడంతో, తన రక్షణ కోసం రష్యా ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ప్రారంభించింది. ప్రత్యక్షంగా ఉక్రెయిన్-రష్యాల మధ్య యుద్ధంగా కనబడుతున్నప్పటికీ, వాస్తవంలో అది నాటో-ప్రత్యేకించి అమెరికా-రష్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధంగా కొనసాగుతోంది. అమెరికా, యూరప్ దేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేసి దాన్ని యుద్ధ రంగంలో నిలబెడుతున్నాయి. అమెరికాతో పోటీగా అణ్వాయుధాలు కలిగిన రష్యాను గెలవటం కష్టమని తెలిసినా అమెరికాకు తోడుగా రంగంలోకి దిగిన ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ తదితర యూరప్ దేశాలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. తమ ఇంధన అవసరాల కోసం రష్యాపై ఆధారపడ్డ యూరప్, ఇంధన కొరత వలన జీవన వ్యయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. జీవన వ్యయ సంక్షోభం రాజకీయ సంక్షోభాలకు కూడా దారితీసింది. యూరప్ ఖండంలోకెల్లా అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న జర్మనీ,



అమెరికా, ఇతర పశ్చిమ దేశాలతో కలిసి రష్యాపై ఆర్థిక ఆంక్షలు విధించాయి. దీంతో జర్మనీతో పాటు ఇతర యూరప్ దేశాల ఆర్థిక వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. జర్మనీకి రష్యా సహజ వాయువును తీసుకువచ్చే పైపులైన్‌ను ఉక్రెయిన్ ధ్వంసం చేసింది. యుద్ధం పశ్చిమ దేశాల ఇంధన సంక్షోభాన్ని మరింత దిగజార్చింది.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## ముంబై మారణహోమం

భావిస్తారు. 2023లో ఐక్యరాజ్యసమితి భద్రత మండలి అతన్ని గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించింది. హఫీజ్ సయీద్‌తో కలిసి ఈ మారణహోమానికి పథకం పన్నాడు. దాన్ని పక్కాగా అమలు చేయగలిగాడు. నాటి ముంబై దాడుల్లో 166 మంది మరణించిన విషయం తెలిసిందే. 2000 డిసెంబర్ 22వ తేదీన దేశ రాజధానిలోని రెడ్ ఫోర్ట్‌పై ఉగ్రవాదుల దాడికీ అతనే సూత్రధారి. 2018లో తొలిసారిగా జమ్మూ కాశ్మీర్‌లో పంజా విసిరాడు. రైజింగ్ కాశ్మీర్ దినపత్రిక ఎడిటర్ ఇన్ చీఫ్ షుజత్ బుఖారీ, ఇద్దరు సెక్యూరిటీ గార్డులను హత్య చేయడంతో అతని పేరు మార్మోగిపోయింది. దీని తరువాత అతన్ని వాంటెండ్ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది కేంద్ర ప్రభుత్వం. అతనిపై రివార్డ్ సైతం ప్రకటించింది. వివిధ నేరాల కింద 2019లో అతన్ని పాకిస్తాన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కొంతకాలం గృహ నిర్బంధంలో ఉంచారు. ఉగ్రవాద కార్యకలాపాలతో ప్రత్యక్ష ప్రమేయం ఉన్న కారణంగా 2020లో అతనికి యావజ్జీవ కారాగార శిక్షను విధించింది పాకిస్తాన్ న్యాయస్థానం. 2023లో మక్కీపై గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ముద్ర పడింది.

## ఓ గొప్ప మార్గదర్శకుడిని కోల్పోయాం

విశ్వాసాలకు సంబంధించిన అంశాల్లో దృఢ నిశ్చయంతో ఉండేవారని ఆమె అన్నారు. మన్మోహన్ సింగ్ చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చారని సోనియా గాంధీ ప్రశంసించారు. మరోవైపు, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సంతాపం తెలిపింది. ఆయన ఆశయాలను, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తామని తీర్మానం చేసింది. మన్మోహన్ నిజమైన రాజనీతిజ్ఞుడని, దేశం కోసమే జీవితాన్ని ధారపోశారని సీడబ్ల్యూసీ పేర్కొంది. గొప్ప నాయకుడిగా, ఆర్థికవేత్తగా, నిరాడంబరమైన వ్యక్తిగా మన్మోహన్ సింగ్ జీవితం చాలా మందికి ఆదర్శంగా నిలుస్తుందని, ఆయన వారసత్వం ఎప్పటికీ జీవించే ఉంటుందని.. దేశాభివృద్ధి కోసం అందర్నీ ప్రేరేపిస్తుందని సీడబ్ల్యూసీ వెల్లడించింది. ఇది ఇలావుండగా, మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు శనివారం అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ఢిల్లీలోని నిగమ్ బోధ్ ఘాట్‌లో శనివారం ఉదయం 11.45 గంటలకు ఆయన అంతిమ సంస్కారాలు జరుగుతాయని కేంద్ర హోంశాఖ ప్రకటించింది. సైనిక లాంఛనాలతో తుది వీడ్కోలు పలికేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కేంద్ర రక్షణ శాఖను కోరినట్లు వెల్లడించింది.

## ట్రంప్ టెన్షన్

నేపథ్యంలో... వింటర్ విరామానికి ముందే క్యాంపస్‌లకు తిరిగిరావాలని మెయిల్స్ పెడుతున్నాయని అంటున్నారు. దీంతో... ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది. ఎన్నికల ముంగిట స్పష్టం 2023-24 అకడమిక్ ఇయర్ లో యూఎస్ కాలేజీలు, యూనివర్శిటీ సుమారు 1.1 మిలియన్లకు పైగా ఇంటర్నేషనల్ విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు చెబుతున్నారు. అయితే... ట్రంప్ తిరిగి వైట్ హౌస్ కు చేరుకున్న తర్వాత.. కఠినమైన ఇమ్మిగ్రేషన్ విధానాలు అమలు తెరపైకి తెచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ప్రధానంగా ముస్లిం దేశాల ప్రజల వీసాలు రద్దు అనే చర్చ తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో... ట్రంప్ ప్రెసిడెంట్ గా ప్రమాణం చేసిన అనంతరం... ఆయన పరిపాలనలో లక్ష్యంగా చెబుతున్న కిర్గిస్థాన్, నైజీరియా, మయన్మార్, సూడాన్, టాంజానియా, లిబియా, ఉత్తర కొరియా, ఇరాన్, సిరియా,యెమెన్, వెనిజులా, సోమాలియా దేశాలకు చెందిన పౌరులు ఆందోళనలో ఉన్నారని అంటున్నారు. ఈ జాబితాలో చైనా, భారత్ లు చేరే అవకాశం ఉన్నాయనే చర్చ మొదలైందని అంటున్నారు. ఈ నేపథ్యంలో... గత విద్యా సంవత్సరంలో 17,000 కంటే ఎక్కువ మంది ఇంటర్నేషనల్ విద్యార్థులను కలిగి ఉన్న సదరన్ కాలిఫోర్నియా యూనివర్శిటీ.. ఇప్పటికే విదేశీ విద్యార్థులకు ఈ మెరకు మెయిల్స్ పంపినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా... ట్రంప్ వైట్ హౌస్ కు తిరిగి రావడానికి కనీసం వారం ముందు యూఎస్ కి తిరిగిరావాలని కోరిందని అంటున్నారు. ఇదే సమయంలో... అంతర్జాతీయ విద్యార్థులు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సిబ్బంది అంతా కొత్త పరిపాలన ప్రారంభానికి ముందే క్యాంపస్ కు తిరిగి రావాలని.. సోషల్ మీడియా పుకార్ల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవద్దని యూనివర్శిటీ ఆఫ్ మసాచుసెట్స్ కు సంబంధించిన గ్లోబల్ అఫైర్స్ కార్యాలయం కోరింది. ఈ నేపథ్యంలో స్పందించిన యూఎస్ ఆఫీస్ ఆఫ్ ఇంటర్నేషనల్ సర్వీస్ ఆసక్తికర సూచన చేసింది. ఇందులో భాగంగా... అంతర్జాతీయ విద్యార్థుల ఇమ్మిగ్రేషన్స్ కు సంబంధించి ఆదేశాలు జారీ చేయబడతాయని ఖచ్చితంగా తెలియనప్పటికీ... జనవరి 13 - 2025న స్ప్రింగ్ సెమిస్టర్ ప్రారంభానికి ముందే యూఎస్ చేరుకోవడం బెటర్ అని తెలిపిందని అంటున్నారు.

## కడపకు పవన్ కళ్యాణ్

చెప్పాలని సూచించారు. జవహర్ బాబుపై దాడి చేసినవారికి రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్లా ఏ మాత్రం గౌరవం లేదని అర్థం అవుతూందన్నారు. దాడి చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా బలమైన సంకేతం ఇవ్వాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో చోటు చేసుకున్న దాడిపై విచారణ చేయడంతోపాటు ఎంపీడీవో ఆరోగ్యం గురించి నివేదిక ఇవ్వాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్?ను డిప్యూటీ సీఎం పవన్ ఆదేశించారు. మరోవైపు, శనివారం వైసీపీ నేతల దాడిలో గాయపడిన ఎంపీడీవోను పవన్ పరామర్శించనున్నారు. కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబును పరామర్శించనున్నారు పవన్ కళ్యాణ్. అధికారితోపాటు ఆయన కుటుంబానికి పవన్ కళ్యాణ్ ధైర్యం చెప్పనున్నారు. అసలేం జరిగిందంటే.. గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై వైఎస్సార్సీపీ నేత సుదర్శన్ రెడ్డి, ఆయన అనుచరులు తీవ్రంగా దాడి చేశారు. గాలివీడు ఎంపీపీ పద్మావతమ్మ కుమారుడు సుదర్శన్ రెడ్డి దాడికి పాల్పడినట్లు ఎంపీడీవో పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు చేశారు. ఛాంబర్?లో ఉన్న తన వద్దకు సుదర్శన్ రెడ్డి వచ్చి ఎంపీపీ గది తాళాలు ఇవ్వాలని అడిగారని ఎంపీడీవో జవహర్ బాబు తెలిపారు. ఎంపీపీ లేకుండా తాళాలు ఇవ్వడం కుదరదని చెప్పడంతో దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సుదర్శన్, అతని అనుచరులు విచక్షణారహితంగా కొట్టారని వాపోయారు.

## కేబినెట్ నుంచి నలుగురు

లేదని స్వయంగా సీఎం చంద్రబాబే చెప్పారట.. ఇటీవల పార్టీ మెంబర్ షిప్ డ్రైవ్‌లోనూ అందరికంటే వెనుకబడ్డారని చెప్పినట్టు తెలిసింది. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని సూచించినట్టు సమాచారం. అయినా ఆయన మాత్రం.. సరిగ్గా పర్మార్మెన్స్ చూపించడం లేదని చెబుతున్నారు. అలాగే ఉత్తరాంధ్రకు చెందిన ఓ మంత్రిపై కూడా వేటు పడే అవకాశం ఉందని అంటున్నారు.. ఆయన స్థానంలోనే పల్లా శ్రీనివాస్ రావుకు చోటు కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నారని తెలుస్తోంది.. మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు సైతం మంత్రివర్గం నుంచి ఉద్వాసన పలికే చాన్స్ ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు ప్రోగ్రెస్ రిపోర్టు తెప్పించుకున్నట్టు తెలిసింది. ఇందులో జనసేన పార్టీకి చెందిన ఓ మంత్రికి ఉద్వాసన పలకాలని డిసైడ్ అయ్యినట్టు తెలుస్తోంది. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడంతో జనసేన మంత్రుల సంఖ్య ఐదుకు చేరింది. అటు బీజేపీకి మాత్రం కేవలం ఒక్క మంత్రి పదవి మాత్రమే కేటాయించారు. అయితే జనసేనకు చెందిన ఓ మంత్రిని తప్పించి.. బీజేపీలోని ఓ ఎమ్మెల్యేకు మంత్రిగా ప్రమోషన్ ఇవ్వాలని యోచిస్తున్నారని చెబుతున్నారు. త్వరలోనే మంత్రిగా నాగబాబు ప్రమాణం చేయగానే సినిమాటోగ్రఫీ శాఖ ఇస్తారని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ శాఖ జనసేన మంత్రి కందుల దుర్గేష్ దగ్గర ఉండటంతో బదిలీ చేస్తారని చెబుతున్నారు. అటు మంత్రి అచ్చెన్నాయుడు దగ్గర ఎక్కువ శాఖలు ఉండటంతో.. ఆయన దగ్గర నుంచి కొన్ని శాఖలను ఇతరులకు మార్చే అవకాశం ఉందని అంటున్నారు. మొత్తంగా కూటమి సర్కార్‌లో నలుగురు మంత్రులపై వేటు పడటం పక్కా అంటున్నారు. కానీ జనసేన పార్టీలో ఏ మంత్రికి ఉద్వాసన పలుకుతారనేది మాత్రం హాట్ టాపిక్ అయ్యింది. జనసేన పార్టీ నుంచి మంత్రికి భర్తరఫ్ చేస్తే.. పవన్ కళ్యాణ్ ఊరుకుంటారా అనేది కూడా తెలియాల్సి ఉంది.. ఒకవేళ దీనికి జనసేనాని ఒప్పుకోకుంటే ఏం జరుగుతుందో కూడా చూడాల్సి ఉందంటున్నారు పొలిటికల్ పరిశీలకులు..

## రాజకీయాలపై లోకేష్‌కు పట్టు పెరిగింది !

రోజున పార్టీలో లోకేష్ బాబు ప్రభావం బలంగా ఉంది. అందుకే ఎక్కువగా యూత్ లీడర్లు కనిపిస్తున్నారు అని అంటున్నారు. మంత్రివర్గంలోనూ ఆయన ముద్ర ఉందని అంటారు. ఆ మధ్యన అమెరికా పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చిన లోకేష్ ని మొత్తం తెలుగుదేశం మంత్రులు ఆయన నివాసంలో కలసి అభినందించడం ఒక సంకేతంగా చూడాలి. తెలుగుదేశంలో ఈ రోజు ఏ నిర్ణయం అయినా లోకేష్ ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని అంతా అనుకోవడం అంటే అది లోకేష్ కి పార్టీ మీద ఉన్న పూర్తి స్థాయి పట్టు అని అంటున్నారు. చంద్రబాబు సైతం నాలుగవసారి ఏపీకి సీఎం గా ఉన్నారు అంటే భవిష్యత్తు ఆలోచనలతోనే అని అంటారు. ఆయన వారసుడిగా లోకేష్ టీడీపీని నడపగలరా అన్న సందేహాలు 2024 కి ముందు ఉండేవి. కానీ ఇపుడు అవి పటాపంచలు అవుతున్న నేపథ్యం ఉంది. ఇక ప్రభుత్వంలో చంద్రబాబు సీఎం గా బాధ్యతలు చూసుకుంటున్నారు. ఆయనకు అక్కడ కూడా అవసరం అయితే చేదోడు వాదోడుగా లోకేష్ సహకారం ఉంటుందని అంటారు. ఆ విషయాలను పక్కన పెడితే లోకేష్ రాజకీయంగా రాటు తేలారు అని అంతా అనే మాట. ఆయన ఏపీలో చాలా స్పీడ్ గా టాప్ ర్యాంక్ లీడర్లలో ఎమర్జ్ అవుతున్న వారుగా విశ్లేషణలు ఉన్నాయి. లోకేష్ ని కాబోయే సీఎం గా కూడా చెప్పడానికి రాజకీయ పండితులు కూడా ఇపుడు ఏ మాత్రం సంకోచించడం లేదు. ఆయన కీలక శాఖలకు మంత్రిగా తనదైన శైలిలో పాలన చేస్తున్నారు. అంతే కాదు ఆయన రాజకీయంగా వ్యూహ రచనలోనూ రాణిస్తున్నారు అని చెబుతారు. ఇవన్నీ పక్కన పెడితే లోకేష్ ని సరైన ముహూర్తంలో ముందుకు తీసుకుని రావాలన్నది ఒక ఆలోచనగా పార్టీలో ఉందని అంటున్నారు. ఈ టెర్మ్ కి ముఖ్యమంత్రిగా చంద్రబాబే ఉంటారు. అందులో నో డౌట్. కానీ వచ్చే ఎన్నికల నాటికి లోకేష్ బాబుని ముందు పెట్టి చంద్రబాబు తనదైన రాజకీయ చాతుర్యంతో టీడీపీ బండిని జనం ముందుకు తీసుకుని వెళ్తారు అని అంటున్నారు. లోకేష్ కి పార్టీ జనం మద్దతు ఉంది. బయట జనం మద్దతు కూడా దక్కుతుందన్న విశ్వాసం అయితే పార్టీలో ఉంది. దానికి కరెక్ట్ ముహూర్తం ఎపుడూ అంటే అది ఒక్క చంద్రబాబుకే తెలుసు. ఆ రోజు కోసమే టీడీపీలో యంగ్ వింగ్ అంతా ఎదురుచూస్తున్నారు.

## బియ్యం మాయం

ఏకంగా 7577 బస్తాల రేషన్ బియ్యం పేర్ని నాని కుటుంబానికి చెందిన గోడౌన్ నుంచి మాయ మైనట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ బియ్యం కాకినాడ పోర్టు నుంచి దేశం దాటేసినట్లు టీడీపీ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వం దీనిపై ఏం చేయబోతోందనేది ఉత్కంఠ రేపుతోంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా మంత్రిగా పనిచేసిన పేర్నినాని భార్య పేర్ని జయసుధ రేషన్ డీలర్ గా ఉండేవారు. ప్రభుత్వం నుంచి తమకు పంపిణీ కోసం అందిన బియ్యాన్ని తమ కుటుంబానికి చెందిన గోడౌన్ లో భద్రపరిచేవారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అధికారం మారింది.. ఆ తర్వాత అదే గోడౌన్ లో ఉండాల్సిన భారీ బియ్యం నిల్వలు మాయం అయినట్లు జయసుధ ఫిర్యాదు చేసారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే బియ్యం లెక్కలు అంత సులువుగా తేలలేదు. పేర్ని వారి గోడౌన్ లో మాయమైన రేషన్ బియ్యంపై పౌరసరఫరాలశాఖ , రెవెన్యూ శాఖ, పోలీసులు ఫోకస్ పెట్టారు. డిసెంబర్ 10న కేసు నమోదు చేసినా బియ్యం ఎంత మాయమైందనే విషయం మాత్రం కనుక్కోలేకపోయారు. దీంతో ఓసారి వెయ్యి బస్తాలేనని, మరోసారి మూడు వేల బస్తాలని చెప్పారు. ఇప్పుడు ఏకంగా 7577 బస్తాలు మాయమైనట్లు తుది లెక్క తేల్చారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న పేర్ని కుటుంబ సభ్యుల్ని ఇప్పటివరకూ అరెస్టు చేయలేదు. దీంతో వారు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

పేర్ని కోలుకోవడం కష్టమేనా..?

పేర్ని నాని.. రాజకీయాలు యూటర్న్ తీసుకున్నాయి. నిన్న మొన్నటి వరకు వైసీపీ మౌత్ పీస్‌గా మారి.. తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించి.. కూటమి సర్కారుపై నిప్పులు చెరిగిన పేర్ని.. ఇప్పుడు ఐపు, అజా లేకుండా పోయారు. తన సతీమణి జయసుధ పేరిట ఉన్న గోదాముల్లో రేషన్ బియ్యం మాయం కావడం.. దీనికి సంబంధించి సుమారు రెండు కోట్ల రూపాయల వరకు ప్రభుత్వానికి ఆయన సొమ్ములు చెల్లించడం తెలిసిందే. అయితే.. ఆ తర్వాత.. కూడా పేర్ని ఎక్కడా మీడియా ముందుకు రాలేదు. ఎన్నికల ముంగిట స్పష్టం సీఐడీ అధికారులు దీనిపై కేసు నమోదు చేసిన విషయం.. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహ ర్ ఈ విషయాన్నిసీరియస్‌గా తీసుకోవడంతో పేర్నికి ఇప్పుడు దారులు కనిపించడం లేదు. నిన్న మొన్నటి వరకు.. వాళ్లు అవినీతి చేశారు. వీళ్లు బెల్టు షాపులు పెట్టారు.. అంటూ.. పేర్ని హడావుడి చేశారు. అయితే.. తన మెడకే ఇంత పెద్ద ఉచ్చు చిక్కుకుంటుందని ఆయన ఊహించ లేకపోయారు. దీంతో పేర్ని రాజకీయంగా డైల్యూట్ అయ్యారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. అదే సమయంలో తన వారుగా ఉన్న కొందరు అధికారులను కూడా నాదెండ్ల తప్పించారు. ఇది మరింతగా పేర్నికి మైనస్ అయింది. ఈ పరిణామాలకు తోడు.. వైసీపీ నుంచి ఎలాంటి మద్దతు లభించలేదు. పైగా.. ఇప్పటి వరకు పేర్నిని పలకరించిన వారు ఉన్నారే తప్ప.. ఈ విషయంలో ఎవరూ ఆయనకు దన్నుగా నిలిచిన వారు కనిపించలేదు. ఇదిలావుంటే.. గతంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా పనిచేసిన.. కొడాలి నాని విషయంపైనా ప్రభుత్వం దృష్టి పెట్టింది. పేర్ని వ్యవహారంలో కొడాలి పాత్ర ఉందన్న సమాచారం మేరకు.. ఆదిశగా కూడా అడుగులు వేస్తున్నారు. పేర్ని ద్వారానే కొడాలి నాని పాత్రను వెలుగులోకి తీసుకువచ్చి.. ఆదిశగా చర్యలు తీసుకునేలా వ్యూహా త్మకంగా అడుగులు పడుతున్నాయి. దీంతో పేర్ని మరింత సైలెంట్ అయ్యారా? కొడాలి పేరు చెబితే.. ఈ కేసు మరింత పెరుగుతుందని ఆయన ఆలోచన చేస్తున్నారా? అనేది కూడా చర్చకు దారితీసింది. కానీ, సర్కారు మాత్రం పేర్నిని వదిలేలా కనిపించడం లేదు. రేపో మాపో.. జయసుధను అరెస్టు చేసిన ఆశ్చర్యం లేదని అంటున్నారు పరిశీలకులు.

## తగ్గేదేలే.. అంటూ తగ్గిన చరిత్ర !

ఎవరికైనా ముఖ్యమే. గత అనుభ వాల నుంచి నేర్చుకున్న పాఠాలు.. భవిష్యత్తుకు దోహదపడ తాయి. సో.. ఈ క్రమంలో 2024లో వైసీపీ అధినేత జగన్ గ్రాఫ్ ఎలా ఉందనేది ఆసక్తికరం. ప్రధానంగా ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. ఇది పెద్ద విషయం కాదు! నిజమే. గెలుపు ఓటములు అనేవి సహజంగానే జరుగుతుంటాయి. ఎన్నికల ముంగిట స్పష్టం కానీ.. ప్రధానంగా చూసుకుంటే.. గెలుపు/ ఓటమిని మించి.. జగన్ చాలానే కోల్పోయారు. ఆశ్చర్యంగా ఉన్నా.. నిజం. 2 లక్షల వేల కోట్ల రూపాయలకు పైగానే తాను ప్రజలకు పంచానని చెప్పుకొన్న ఆయన దీని ని ప్రచారంలో చేసుకోవడంలో విఫలమయ్యారన్న సీనియర్ నాయకుల కామెంట్లకు ఆయన చెక్ పెట్టలేక పోయారు. తన సోదరి షర్మిల.. తీవ్ర యాంటీ ప్రచారం.. దీనికితోడు, సొంత బాబాయి హత్యపై జరిగిన యాగీ వంటివి కూడా.. జగన్ చెక్ పెట్టలేక పోయారు. తగ్గేదేలే అంటూనే.. ఆయన ఈ ఏడాది తగ్గాల్సి వచ్చింది. ఎన్నికలకు ముందు .. ఉన్న బీరం.. ఇప్పు డు లేకుండా పోయింది. ఎవరు పోయినా ఫర్వాలేదు.. అనే టాక్ నుంచి ఉండండి! అనే వరకు పరిస్థితి కొంత యూటర్న్ తీసుకుంది. ఇక, ఈ ఏడాది తొలి నాలుగు మాసాల్లో తమకు తిరుగులేదని అనుకున్నప్ప టికీ.. తర్వాత మారిన పరిస్థితులు మాత్రం ఇబ్బందులు పెట్టాయి. వీటిని సమన్వయం చేసుకుని ముందుకు సాగడంలో జగన్ విఫలమయ్యారు. ఇక, పార్టీలో సీనియర్లు జెండా వదిలేస్తున్నా.. ధీరత్వం ప్రదర్శించారు. కానీ, కూసాలు కదలిపోతున్నాయని గ్రహించిన తర్వాత.. తగ్గాల్సి వచ్చింది. కడప కార్పొరేషన్‌పై కత్తి వేలాడుతున్న పరిస్థితిని కొని తెచ్చు కున్నారు. నేతలు జైళ్లకు వెళ్లడం.. వారిని రక్షించుకునే ప్రయత్నాలు పెద్దగా లేకపోవడం.. ప్రజల్లో తిరోగ మన ఫలితం వంటివి.. జగన్ ఈ ఏడు..తగ్గేదేలే అనుకున్నా.. తగ్గాల్సిన పరిస్థితిని కల్పించాయి. ఎవరూ.. చెప్పి చేయరు.. అన్నట్టుగా ఎప్పుడు ఎవరు ఉంటారో.. పోతారో తెలియని పరిస్థితి. సో.. ఇప్పుడు వీటిని అధ్యయనం చేసి.. భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన అవసరం జగన్‌కు ఏర్పడింది. మరి ఏం చేస్తారో చూడాలి.

## కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట

క్రమంలో హైకోర్టు ఆదేశం మేరకు ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దంటూ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ మరో పిటిషన్ దాఖలు చేసింది. ఏసీబీ కౌంటర్‌పై కేటీఆర్ తరపు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేశారు. శుక్రవారం జరిగిన విచారణ సందర్భంగా పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శికౌంటర్ దాఖలు చేశారా? అని కోర్టు ప్రశ్నించింది. ఏసీబీ దాఖలు చేసిన కౌంటర్‌నే దాన కిశోర్ కౌంటర్‌గా పరిగణలోకి తీసుకోవాలా? అని అదనపు అడ్వకేట్ జనరల్ ను కోర్టు ప్రశ్నించింది. దీంతో కౌంటర్ పై నిర్ణయాన్ని తెలిపేందుకు అదనపు అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి సమయం కోరారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 30వ తేదీ వరకు అరెస్ట్ చేయొద్దంటూ జారీ చేసిన ఉత్తర్వులను తదుపరి విచారణ వరకు పొడిగించాలని కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరడంతో న్యాయమూర్తి అంగీకరించి 31వ తేదీ వరకు పొడిగించారు. తదుపరి విచారణను కూడా హైకోర్టు ధర్మాసనం అదే తేదీ వరకు విచారణను కూడా వాయిదా వేసింది. కాగా, కేటీఆర్ వేసిన క్యాష్ పిటిషన్ పై డిసెంబర్ 20న హైకర్టులో విచారణ జరిగింది. అప్పుడు హైకోర్టు ఈ నెల 30 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశించింది.

## సంబర పడవద్దు.. ఇక సమరమే !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** కూటమి ప్రభుత్వం పై వైసీపీ పోరుబాట మొదలు పెట్టింది. ఇప్పటికే రైతులకు మద్దతుగా ర్యాలీ లు నిర్వహించిన వైసీపీ .. ఈ రోజు రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా అన్ని జిల్లాల్లో నూ ధర్నాలు నిర్వహించింది. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి.. ప్రజల పైన భారం వేసిందని వైసీపీ ఆరోపిస్తోంది. అదే సమయంలో కేసులకు తాము భయపడేది లేదని పార్టీ నేతలు తేల్చి చెబుతున్నారు. ఇక ప్రభుత్వం పై సమరం కొనసాగుతుందని ప్రకటించారు. వైసీపీ పోరుబాట ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల పైన విద్యుత్ ఛార్జీల పేరుతో పెను భారం మోపిందని వైసీపీ పోరుబాట నిర్వహిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఈ నిరసన వేళ కీలక వ్యాఖ్యలు చేసారు. కేసులకు భయపడి తాము రాజకీయాలు చేయటం లేదన్నారు. వైసీపీకి 11 సీట్లే అనుకోవద్దు, సంబర పడవద్దు... 40 శాతం ఓట్లు ఉన్నాయని వ్యాఖ్యానించారు. విద్యుత్ చార్జీలతోపాటు, నువ్వు చేసే ప్రజా వ్యతిరేక, పరిపాలనపై వైసీపీ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేసారు.



### శ్రీ లక్ష్మీనర సింహస్వామి కళ్యాణోత్సవం రథోత్సవాలు అత్యంత వైభవోపేతంగా

## నిర్వహించే దిశగా ఏర్పాట్లు

**రెవిన్యూ డివిజనల్ అధికారిని కె మాధవి**



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక డివిజన్ పరిధిలోని సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీనర సింహస్వామి వారి దేవ స్థానం నందు కళ్యాణోత్సవం, రథోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు స్థానిక రెవిన్యూ డివిజ నల్ అధికారిని కె మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న 2025 ఫిబ్రవరి 4 వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. 2025 ఫిబ్రవరి 7వ తేదీ రాత్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తారని, ఫిబ్రవరి 8వ తేదీ రథోత్సవం ఫిబ్రవరి 12 వ తేదీ శ్రీ స్వామివారి సముద్ర స్నానం ఫిబ్రవరి 13 వ తేదీ శ్రీ స్వామివారి తెప్పో త్సవం కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. శ్రీ స్వామివారి కల్యాణో త్సవం రథోత్సవం ఏర్పాట్లపై 2025 జనవరి రెండో తేదీన అంతర్వేది దేవస్థానం నందు జిల్లాస్థా యి అధికారులతోసమీక్షా సమావేశం నిర్వహించను న్నట్లు ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

### దేశ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన

## మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్

**ఆయన మృతికి కార్మిక శాఖ మంత్రి సుభాష్ సంతాపం**



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతదేశ ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించిన ఘనత స్వర్గీయ డా.మన్మో హన్ సింగ్ దేనని, ఆయన మరణం యావత్ భారతదేశానికి తీరనిలోటని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ ప్రధానిగా,ఆర్బీఐ గవర్నరుగా,ఆర్థిక శాఖ మంత్రిగా,మన్మోహన్ సింగ్ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కొనియాడారు. 1991లో మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చాయని అన్నారు. నరేగా ఎన్ ఆర్ ఈ జి ఏ చట్టం ద్వారా పేదలకు ఉపాధి చూపించారని, ఆర్టీఐ చట్టం -2005 ద్వారా సమాచార విప్లవానికి బీజం వేశారని గుర్తు చేశారు. అలాగే విద్య హక్కు చట్టం,జాతీయ ఆహార భద్రత చట్టం, జాతీయ ఆరోగ్య మిషన్ వంటి చట్టాలను రూపొందించి అమలు చేశారన్నారు. ఆర్థిక రంగంలో డా. మన్మోహన్ సింగ్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రగతికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను మరువలేమని,ఓ రాజనీతిజ్ఞుడు,గొప్ప ఆర్థిక సంస్కరణకర్తను దేశం కోల్పోయిందని, ఆయన అందించిన సేవలను కొనియాడారు. స్వర్గీయ మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు మంత్రి సుభాష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### ఎమ్మెల్యే వేగుళ్ళ

## పరామర్శలు



**మండపేట విశ్వం వాయిస్ :** మండపేట మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యు లను గురువారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల ఏడిద గ్రామంలో మృతి నొందిన హరిదాసుల సూర్యచంద్రరావు,తాతపూడి మరియ మ్మ, మేకా బుల్లబ్బు,కాతేటి సత్యనారాయణ, మెర్నిపాడు గ్రామంలో బొజ్జా సత్యనారాయణ, పాల తోడు గంగరాజు వెంకట్రావు,ఇప్పనపాడు గ్రామంలో మద్దిపాటి మాణిక్యం, అర్తమూరు గ్రామంలో కోనాల పెద్దబ్బాయి,ఉద్దగిరి మంగ తాయారుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, చిర్ల వెంకటరెడ్డి, వెలగల రామారెడ్డి, చిర్ల చంద్రరెడ్డి, మల్లిడి సత్తిరాజు, చిర్ల వీరబాబు, చిర్ల రామ చంద్రారెడ్డి, పర్వతిన వీర్రాజు, గొడితి ఎర్రబ్బు, బలుసు శ్రీను,పదం ఆనంద్, పలివెల దానియేలు, ముగ్గళ్ళ కాళీకృష్ణ, కుర్మాన శ్యామ్,పెంటపాటి గణపతి, పర్వతిన సుబ్బారావు, బొజ్జా వెంకటేశ్వరరావు, మట్టా వీరవెంకట్రావు, చలికి కృష్ణారావు, విస్సు, పిల్లా తాతాలు, ఎ.సూర్య చంద్రరావు, కోడి సుబ్రహ్మణ్యం, చోడె పెదకాపు, రిమ్మలపూడి వాసు, అల్లూరి రామకృష్ణ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

### భూమి ఉన్నరైతులు పీఎం కిసాన్ అర్హత పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో చేయించుకోవాలని

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** భూమి ఉన్న రైతులు పీఎం కిసాన్ అర్హత పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ లో చేయించు కోవాలని కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వెల్లడి చేశారు. త్వరలో నమోదు కార్యక్రమం మొదలవు తుందని భూమి ఉన్న రైతులు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. రిజిస్ట్రే చేయించుకున్న వారికి రైతుకు ఒక యూనిక్ ఐడి అనేది క్రియేట్ చేయబడు తుందని ఈ నెంబర్ ద్వారానే పీఎం కిసాన్ రైతు పథకానికి అర్హత పొందుతారని సత్యానందరావు తెలియజేశారు. అగ్రికల్చరల్ ఏ.డి.ఈ యమ్.వెంకట రామారావు వాడ పాలెం సత్యానందరావు స్వగృహానికి విచ్చేసి పై విషయాలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ప్రతినెల రైతులకు సంబంధించిన విషయా లను పొందుపరుస్తూ ముద్రించిన పాడి పంటలు పుస్తకాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు కి అగ్రికల్చర్ ఏడిఏ అందించారు. రైతులకు సంబంధించిన అనేక విషయాలను సత్యా నందరావు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా పేరును అన్నదాత సుఖీభవ గా పేరు మార్చిన సంగతే అందరికీ విధితమే. ఈ పథకం పొందాలన్నా కూడా ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా కలిగి ఉండాలని అగ్రికల్చర్ కొత్తపేట ఏడిఈ యమ్.వెంకట రామారావు తెలియజేశారు. ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాల వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం జరుగును. భారత ప్రభుత్వం చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం అగ్రికల్చర్ అసిస్టెంట్ లేదా హార్టికల్చర్ అసిస్టెంట్ అధికారి నమోదు చేయదురు. భూమి గల రైతులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిం దిగా కోరారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రీ కు కావలి సిన పత్రాలు ఆధార్ కార్డు నకలు, పట్టాదారు పాస్ బుక్ లేదా 1బి అడంగల్ నకలు. మొబైల్ నెంబర్ కి వచ్చే ఓటిపి నెంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ నమోదు అవుతుంది. రైతు తప్పనిసరిగా మొబైల్ ఫోన్ తీసుకుని వెళ్లాలి. జనవరి నెలలో రైతులకు అందించే పీఎం కిసాన్ డబ్బులు జమ కావాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేయించుకోవల సినదిగా అగ్రికల్చరల్ ఏడిఏ వెంకట రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో గుబ్బల మూర్తి, ఆత్మ ఏ టి.యమ్ నాగేశ్వరావు పాల్గొన్నారు.

## భారతదేశం గొప్ప ఆర్థిక వేత్తనీ కోల్పోయింది

**రాజమహేంద్రి కళాశాలలో దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఘన నివాళి**






**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** శుక్రవారం ఉదయం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాలలో భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్.మన్మోహన్ సింగ్ కి కళాశాల డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య, ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్ ప్రసాద్, విద్యార్థులు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ముందుగా కళాశాల డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ, భారతదేశం ఒక గొప్ప ఆర్థిక వేత్తనీ కోల్పోయిందని, భారతదేశ 13వ ప్రధానమంత్రిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక వేత్తగా ఉంటూ దేశానికి ఎనలేని సేవలు చేశారని ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో దేశంలో కొత్తగా ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలతో దేశగతినే మార్చివేశాయని, మన్మోహన్ సింగ్ హయాంలోనే సేల్స్ టాక్స్ స్థానంలో వ్యాట్ టాక్స్ ప్రవేశపెట్టారని దీని ద్వారా భారతదేశం ఆర్థిక పురోగతి చెంది ఆర్థికంగా నిలదొక్కుకున్నదని ఇది దేశ పురోగతికి ఎంతగానో ఉపయోగపడిందని, రెండు పర్యాయాలు ప్రధానమంత్రిగా దేశానికి సేవలు అందించాలని విద్యార్థులకు తెలియజేసినారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం.కే.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్. మన్మోహన్ సింగ్ మరణం భారతదేశానికి తీరని లోటు అని, 1991- 96 వరకు అప్పటి ప్రధానమంత్రి అయిన పీ.వీ.నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన తొలి సిక్కు ఆర్థిక మంత్రిగా రికార్డుల్లోకి ఎక్కారని తెలిపారు, నేటి కాలంలో అందరికీ ఎంతో ముఖ్యమైన ఆధార్ కార్డుల జారీ ఈయన హయాంలోనే జరిగిందని, సామాన్య మానవుని చేతికి పాశుపతాస్త్రం లాంటి సమాచార హక్కుని కల్పించారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి ఆ దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. పిఓ డి.వీర వెంకట్రావు,అధ్యాపకులు కే.గౌరీ కుమారి, కే.లక్ష్మి,సునీత,దివ్య, దేవి,ప్రేమ జ్యోతి,విజయ కరుణ, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ.. బాదుడు గ్యారంటీ అయి పోయింది

**సూపర్ సిక్స్ అటకెక్కించారు ▸ పన్నుల భారంతో ప్రజల నడ్డి విరుస్తున్నారు**

**చార్జీలు తగ్గించకపోతే ఉద్యమ బాట తప్పదు ▸ విద్యుత్ చార్జీల పెంపుపై నిరసనలో జక్కంపూడి రాజా**



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అని చంద్రబాబు చెప్పారని,ఆయనకు భజన చేసే పవన్ కళ్యాణ్,బిజెపి కూడా ఇదే పాట పాడారని అయితే భవిష్యత్తు గ్యారంటీ గాలికి వెళ్లిపోగా,బాబు ష్యూరిటీ, బాదుడు గ్యారెంటీగా మారిపోయిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా విమర్శించారు. శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. తొలుత రాజానగరం పార్టీ కార్యాలయం నుండి వైసీపీ నాయకులతో నిరసన ర్యాలీగా బయలు దేరి సెంటర్లో ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తరువాత ఆఫీస్ కి చేరుకున్నారు.. చంద్రబాబు నాయుడు కి వ్యతిరేకంగా నినాదాలు చేసి వైసీపీ నాయకులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రికల్ ఏ.ఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఎంతో గొప్ప పాలన అం దించారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మూడు లక్షల కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాల కింద ప్రజల ఖాతాల్లో నేరుగా జమచేసి పేదలను ఆదుకోవడమే కాకుండా ఏ ఒక్కరి మీద రూపాయి పన్ను కూడా వేయలేదని ఆయన అన్నారు. అయితే రాష్ట్రం శ్రీలంక అయిపోతోంద ని ఒకరోజు బీహార్ లా మారిపోయిందని మరో రోజు ఇలా నిత్యం బురదజల్లే కార్యక్రమాలను కొనసాగించిన చంద్రబాబు మళ్ళీ ఒక అవకాశం ఇస్తే,ఒక్క రూపాయి కూడా కరెంట్ చార్జీలు పెంచబోమని నమ్మబలికి ఇప్పుడు చార్జీలు పెంచేశారని ఆయన విమర్శిం చారు. అధికారంలోకి వచ్చి 7 నెలలయినా సరే,సూపర్ సిక్స్ అమలు చేయకుండా అటకెక్కిం చారని రోజు రోజుకి పన్నులభారం ప్రజలపై మోపుతు న్నారని జక్కంపూడి రాజా విమర్శించారు. ఉచిత ఇసుక అని చెప్పి 20వేలు లేనిదే ఒక్క లారీ ఇసుకు కూడా దొరికే అవకాశం లేకుండా చేసారని ఆయన ఆరోపించారు. విపరీతమైన దోపిడీ జరుగుతోందని ఆయన ధ్వజమెత్తారు. ఇక ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే రెండు సార్లు కరెంట్ బిల్లులు పెంచేశారని, ప్రజలపై 15వేల కోట్ల రూపాయల భారం మోపి, పేదల నడ్డి విరిచారని ఆయన విమర్శిం చారు. సూపర్ సిక్స్ వెంటనే అమలు పరచా లని, ఎన్నికల ముందు చెప్పిన మాటకు కట్టుబడి విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని రాజా డిమాండ్ చేసారు. లేని పక్షంలో ఈ ప్రభుత్వం పై ఉద్యమ బాట పడతామని ఆయన హెచ్చరించారు. మరోవైపు ఏ సమయంలో కరెంట్ వస్తుందో,ఏ సమయంలో పోతుందో



తెలియని దుస్థితి నెలకొందన్నారు. ఎందుకు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నామా అని చాలామంది బాధపడుతున్నారన్నారు చార్జీలు తగ్గించి, సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు. రానున్న రోజులలో విద్యుత్ వినియోగదారు లను కలుపుకుని రోడ్డెక్కే కార్యక్రమం చేపడతా మన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం మండలం నుండి దూలం పెద్ద, మందారపు వీర్రాజు, వాసంశెట్టి పెద్ద వెంకన్న, అడబాల చిన్నబాబు, గంగిశెట్టి సోమేశ్వరరావు, గండి నాని బాబు, వేమగిరికృష్ణ మండల యూత్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, రాజానగరం సర్పంచ్ కొందేటి ప్రసాద్,కొల్లి వీర్రాజు,మెట్ల ఏసు పాదం ఆకుల శ్రీను,ప్రగాడ చక్రి, నాళం రోశయ్య వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, కోరుకొండ మండలం నుండి ఆడపా కనక రాజు,గణేషుల పోశయ్య ఉల్లి బుజ్జి బాబు,కర్రీ నాగేశ్వరావు, నక్క రాంబాబు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు,సీతానగరం మండలం నుండి కరుటూరి హరి బాబు, గుర్రాల జోష్న,డాక్టర్ బాబు, చలమళ్ళ సుజీ రాజు, గెద్దాడత్రిమూర్తులు, సత్యం రాంపండు, కవల కృష్ణమూర్తి వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

### డ్వాక్రా మహిళలకు రివాల్వింగ్

## ఫండ్ చెక్కులు పంపిణీ

**మహిళల అభ్యున్నతికె తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు**




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ :** మండపేట డొక్కా సీతమ్మ భవన్ లో మెప్మ ఆద్వర్యంలో డ్వాక్రా మహిళలకు రివాల్వింగ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మెప్మ సిటి మెషిన్ కో ఆర్డినేటర్ పి.సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పతివాడ రాణి సభాధ్యక్షత వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి లో పయనిస్తుందనని పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ ల నాయకత్వం లో మరింత అభివృద్ధి సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహిళాభ్యున్నతే ఏకైక లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన చేస్తున్నారన్నారు. మహిళల అభ్యున్నతి కి టిడిపి ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. 98 గ్రూపులకు రు 9.80 లక్షలు విలువ చేసే రివాల్వింగ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, కౌవ్వాడ అప్పన్న బాబు, సిద్దిరెడ్డీ రామకృష్ణ, బొడ్డు రామకృష్ణ, పెందుర్తి ప్రదీప్, పాలచర్ల శిరీష్, బెవర తాతారావు,కడియాల వెంకట లక్ష్మీ, సీ వో లు అరుణ, వీరలక్ష్మి, అర్పిలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### జగన్,చంద్రబాబు విద్యుత్ చార్జీలను పెంచి

## ప్రజలను మోసం చేశారు

**డాక్టర్ టి కే విశ్వేశ్వర్ రెడ్డి ఘాటు విమర్శ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలను దోచుకుంటే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ చార్జీలను పెంచి చంద్రబాబు ప్రజల్ని దోచుకుంటున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమా వేశంలో విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూవిద్యుత్ చార్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచేదీ లేదని, సంపద సృష్టించి ఇంకా తగ్గించడానికి ప్రయత్నిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 17వేల కోట్ల రూపాయలను దొడ్డిదారిన ప్రజల నుంచి దోచుకోవడానికి ప్రయత్నించడం దారుణమని టీకే వ్యాఖ్యానించారు. జగన్ అసలు విద్యుత్ చార్జీలు పెంచ బోమని చెప్పి ఐదేళ్ల కాలంలో 9 సార్లు చార్జీలు పెంచారని మండిపడ్డారు. అందుకే 151 నుంచి వైసిపి 11కి పడిపోయిందని ఎద్దేవా చేసారు. అయినా ఇంకా జగన్ తీరులో మార్పు రాలేదని, విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసిస్తూ ట్రాన్స్‌కో కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించాలని పిలుపు నివ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన ఇప్పట 'కైనా రాజకీయాలకు స్వస్తి చెప్పి వ్యాపారం చేసు కుంటే అదానీ కంటే మంచి వ్యాపార వేత్తగా ఎదు గుతారనడంలో ఎటువంటి సందేహం లేద న్నారు. 1750 కోట్ల రూపాయలను జగన్‌కు విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో లంచం ఇచ్చిన ట్టుగా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బిఐ) ఆధా రాలతో నిరూపించిందని, జగన్ అమెరికా జైలుకి వెళ్లడం ఖాయమన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే దారిలో పయనిస్తూ ప్రజల్ని దోచు కోవడానికి ప్రయత్నించడం సరికాదన్నారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్దు ల్లా షరీఫ్, డాక్టర్ వడయార్, మోతా శారత, జాలా నటరాజ్, పట్నాల శ్రీనివాస్, కిశోర్‌కుమార్ జైన్, బిల్డర్ బాబీ తదితరులు పాల్గొన్నారు.

## సాటివారిని ప్రేమించడమే క్రీస్తు తత్వం

**మంత్రి సుభాస్ తండ్రి వాసంశెట్టి సత్యం**




**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** నిన్ను వలె నీ పొరుగు వారిని కూడా ప్రేమించు అనే యే సుక్రీస్తు సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. శుక్రవారం రామ చంద్రపురం పట్టణం లోని సిఎల్ సిఎం ప్రాంగణంలో పెయింటర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిథిగా మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం హాజరై మాట్లాడారు. క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగని,యేసు దీవెనలు రామచంద్రపురం నియోజవర్గ ప్రజలు అందరిపై ఉండాలని సత్యం కోరారు. ప్రేమ, దయాగుణం, తగ్గించుకునే తత్వం అలవర్చుకుని ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి, అందరికి క్రిస్మస్ శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం వాసంశెట్టి సత్యం ను క్రైస్తవ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రైస్తవ పెద్దలు,అధిక సంఖ్యలో ఒక క్రైస్తవులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి తీరని లోటు

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కోట శ్రీనివాసరావు అధ్యక్షతన దివంగత భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరనిలోటు అని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన పరిపాలనలో భారతదేశంలో గొప్ప విప్లమాత్మకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని,దాంట్లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకం జాతీయ ఆహార భద్రత చట్టం, సమాచార హక్కు చట్టం,సర్వ శిక్ష అభియాన్నే ఏర్పాటు చేసినటువంటి మహా మేధావి,ప్రపంచంలో వందమంది మేధావుల్లో చోటు దక్కించుకున్నటువంటి మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్డి ఖాన్,మెహతాబ్ కురిసి,శృంగవరపు స్వామి,వాసంశెట్టి గణపతి, పావులూరి సాయి సుధీర్, పల్లపల్లి సురేష్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి 50,000/- రూపాయలు విరాళం

**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కు అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా రాజమండ్రి వాస్తవ్వులు ఇవటూరి పవన్ కుమార్ ఫణి కుమారి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు 50,000/- రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా సమర్పించినారు అని ఆలయ కార్య నిర్వహణ అధికారి వారు తెలియజేశారు.



### దమ్ముంటే అభివృద్ధి చేసి చూపించండి..

## ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చెయ్యొద్దు

- మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి
- శిలాఫలకాలు, పార్కు మెయిన్ గేట్ పేర్లు తొలగించడం వంటి సంస్కృతి తీసుకురావద్దు జిల్లా అధ్యక్షుడు పినిపే విశ్వరూప్



**కొత్తపేట, రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** కొమరాజులంక గ్రామంలో కూటమి ప్రభుత్వం కార్యకర్తలు ధ్వంసం చేసిన పార్కును, శిలాఫలకాలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు పినిపే విశ్వరూప్ మరియు కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి గారు పరిశీలించారు అనంతరం కొమరాజులంక పార్క్ వద్ద మీడియా సమావేశంలో విశ్వరూప్ మాట్లాడుతూ ఇది ప్రజల కోసం నిర్మించిన పార్కు ప్రజల దీన్ని సద్వినియోగం చేసుకోవాలి.వీలైతే అభివృద్ధికి సహకరించి దాని ముందుకు తీసుకువెళ్లాలని ఆయన అన్నారు. అనంతరం జగిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మేము చేసిన అభివృద్ధి చూసి ఓర్వ లేక కూటమి ప్రభుత్వం ఇలా శిలాఫలకాలు మరియు పార్క ధ్వంసం చేసే కార్యక్రమం చేస్తున్నారు.దమ్ము సత్తా ఉంటే మీ ప్రభుత్వం వచ్చింది మీ నాయకుడి దగ్గరికి వెళ్లి మాకు పోటీగా నిధులు తెప్పించి అభివృద్ధి చేసి చూపించండి అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### భూమి ఉన్న రైతులు పీఎం కిసాన్ అర్హత పొందాలంటే

## ఫార్మర్ రిజిస్ట్రీలో చేయించుకోవాలి: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** భూమి ఉన్న రైతులు పీఎంకిసాన్ అర్హత పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో చేయించు కోవాలని కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు వెల్లడి చేశారు. త్వరలో నమోదు కార్యక్రమం మొదలవు తుందని భూమి ఉన్న రైతులు తప్పనిసరిగా నమోదు చేయించు కోవాల్సిందిగా కోరారు. రిజిస్ట్రే చేయించుకున్న వారికి రైతుకు ఒక యూనిక్ ఐడి అనేది క్రియేట్ చేయబడుతుందని ఈ నెంబర్ ద్వారానే పీఎం కిసాన్ రైతు పథకానికి అర్హత పొందుతారని సత్యానందరావు తెలియజేశారు. అగ్రికల్చరల్ ఏ.డి.ఈ యమ్. వెంకట రామారావు వాడపాలెం సత్యానందరావు స్వగృహానికి విచ్చేసి పై విషయాలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ప్రతినెల రైతులకు సంబంధించిన విషయాలను పొందుపరుస్తూ ముద్రించిన పాడి పంటలు పుస్తకాన్ని ఎమ్మెల్యే సత్యానంద రావుకి అగ్రికల్చర్ ఏడిఏ అందించారు. రైతులకు సంబంధించిన అనేక విషయాలను సత్యానందరావు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా పేరును అన్నదాత సుఖీభవగా పేరు మార్చిన సంగతే అందరికీ విధితమే.ఈ పథకం పొందాలన్నా కూడా ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా కలిగి ఉండాలని అగ్రికల్చర్ కొత్తపేట ఏడిఈ యమ్.వెంకట రామారావు తెలియజేశారు. ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాల వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం జరుగును.భారత ప్రభుత్వం చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం అగ్రికల్చర్ అసిస్టెంట్ లేదా



హార్టికల్చర్ అసిస్టెంట్ అధికారి నమోదు చేయ దురు. భూమి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ ఫార్మర్ రిజిస్ట్రీ కు కావలిసిన పత్రాలు ఆధార్ కార్డు నకలు,పట్టాదారు పాస్ బుక్ లేదా 1బి అడంగల్ నకలు. రైతు తప్పనిసరిగా మొబైల్ ఫోన్ తీసుకుని వెళ్లాలి.జనవరి నెలలో రైతులకు అందించే పీఎం కిసాన్ డబ్బులు జమ కావాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేయించుకోవలసినదిగా అగ్రికల్చరల్ ఏడిఏ వెంకట రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో గుబ్బల మూర్తి, ఆత్మ ఏ టి.యమ్ నాగేశ్వరావు పాల్గొన్నారు.

# కొత్తపేటలో రెవెన్యూ సదస్సు

- అధికారుల తప్పిదాలుకు రైతులకు పాట్లు
- గత ప్రభుత్వం లిఎక్కువగానో తక్కువగానో భూమి కొలతలు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** భూమిగల రైతు పేరు మీద పత్రాలు ఉన్నప్పటికీ ఆన్ లైన్ లో చూపిస్తున్న మరొకరి పేరు ఎక్కువగానో తక్కువగానో భూమి కొలతలు తప్పును సరి చేయుటకు చేతివాటం ప్రదర్శిస్తున్న కొంతమంది అధికారులు భూ సర్వే పేరుతో గత ప్రభుత్వం నిర్వహించిన సర్వే రైతుల పాలిట శాపంగా మారింది.సర్వే సక్రమంగా నిర్వహించకపోవటంతో అధికారులు చేసిన తప్పిదాలకు రైతులు పాట్లు పడుతున్నారు. భూమికి సంబంధించి రికార్డు పరంగా రైతు పేరు మీద భూమి ఉన్నప్పటికీ ఆన్ లైన్లో మరొక పేరు చూపిస్తుంది.దీంతో రైతులు లబోదిబోమంటూ ఆఫీసుల చుట్టూ తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది. దీనిని అదునుగా చూసి కొంతమంది అధికారులు చేతి వాటం ప్రదర్శిస్తున్నారు.గత ప్రభుత్వం చేసిన భూ సర్వే అధికారులు, కబ్జాదారుల లబ్ధి కోసమే ఆనే చందగా తయార యింది. రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. అధికారులను రైతులు వద్దకే తీసుకుని వచ్చి తప్పులు సరి జేసే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తోంది.రైతుల కోసం రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంత గట్టిగా ప్రయత్నిస్తున్న అధికారుల తీరు మారలేదు.అక్కడక్కడ చేతివాటం



ప్రదర్శిస్తూనే ఉన్నారు. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో నిర్వహించిన భూసర్వే ఈ తప్పిదాలకు మూల కారణం.కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసినప్పటికీ అప్పటికే నిర్వహించిన భూసర్వే వలన రైతులు అవస్థలు పడుతున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేసి నట్లయితే భూమి వివరాలు ఏ విధంగా ఉండునో అర్థం చేసుకోగలరు.

### చంద్రబాబునాయుడు కరెంట్ బిల్లులు పెంచం అని చెప్పి

## ఇప్పుడు యూజర్ చార్జెస్ అని బిల్లును పెంచటం ఏమిటి?

వైఎస్ఆర్సీపీ పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** చంద్రబాబు సంపద సృష్టించటం అంటే కరెంట్ చార్జీలు పెంచటమా సామాన్యుడికి అండగా దండగా ఎల్లప్పుడూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంటుంది రావులపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర నుండి మొదలైన వైఎస్ ఆర్సీపీ పోరుబాట కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి,చిర్ల సోమ సుందర్ రెడ్డి,కళా వెంకట రావు విగ్రహాలకు పూలమాలలు వేసి అక్కడనుండి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్య కర్తలతో పాటు బైక్ మీద ర్యాలీగా బయలుదేరి వెళ్లి కొత్తపేట సెంటర్ వద్దకు చేరుకుని అక్కడినుండి నాయకులు, కార్యకర్తలతో పాటు నడుచుకుంటూ కొత్తపేట ఎలక్ట్రికల్ ఏ డి ఈ ఆఫీస్ వద్దకు చేరుకుని ఏడిఈ కి కరెంట్ బిల్లు




తగ్గించడం కోసం రిప్రెజెంటేషన్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 6 నెలల ముందు చంద్రబాబు నాయుడు కరెంట్ బిల్లులు పెంచం అని చెప్పి ఇప్పుడు యూజర్ చార్జెస్ అని బిల్లును పెంచటం ఏమిటి అని ప్రశ్నించారు. దొంగ హామీలు చంద్రబాబు మాకొద్దు బాబు అని ప్లకార్డు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి కోరికలను

## శ్రీ స్వామి వారికి విన్నవించుటకు మాస కళ్యాణం


**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి దేవస్థానం నందు శ్రవణా నక్షత్ర మాస కళ్యాణం ది.02.01.2025 జరుగును కావున భక్తులు వివాహం,




సంతానం, విద్య, ఉద్యోగం, బదిలీ, పదోన్నతి, విదేశీయానాం, ఆరోగ్యం, వ్యాపారం మొదలగు కోరికల కొరకు శ్రీ స్వామి వారి మాస కళ్యాణంలో పాల్గొనవలెను. కావున భక్తులు వారి వారి కోరికలను శ్రీ స్వామి వారికి విన్న వించుటకు టిక్కెట్ రూ.750/- లు ఈ క్రింది అకౌంట్ నెంబరు/క్యు ఆర్ కోడ్ ద్వారా చెల్లించి ౦91 9911334733 నంబరునకు వాటప్ప ద్వారా వారి వివ రాలు పంపి నమోదు చేసు కొనగలరు. పూజ ఆన్లైన్ ద్వారా వీక్షించేందుకు లింక్ను 5 ని.ల ముందు గా పంపబడుతుంది. ప్రసాదం పోస్టు ద్వారా పంపబడుతుంది..ఇంకనూ ఎవరైనా నమోదు చేసుకొనని యెడల తమ తమ పేర్లను నమోదు చేయుంచుకొనగలరు అని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

## స్థానిక ప్రజా ప్రతినిధులును, కమిషనర్‌ను కలిసిన టిడ్కో గృహ లబ్దిదారులు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** టిడ్కో -దేవర్లంక. సి -బ్లాక్ గృహ లబ్ది దార్లు అమలా పురం పురపాలక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ రాజును కలిసి వినతి పత్రం సమర్పించా రు. స్టేట్ బ్యాంకు అఫ్ ఇండి యాలో రుణాలు తీసుకున్న వారికీ బ్యాంకు వారు లోన్ పూర్తిగా కట్టమని 60రోజులు గడువు ఇచ్చారన్నారు. వేలం లేకుండా నిలుపు దల చేయాలి అని, తమకు గడువు కావాలి అని వినతి పత్రంలో పేర్కొన్నారు. చైర్ పర్సన్‌రెడ్డి సత్య నాగేంద్ర మణి, టిడ్కో ఇంచార్జ్ డా.డి లలిత



కుమారి, వైసీపీ, టీడీపీ, జనసేన కౌన్సిల ర్లను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో లబ్ది దారులు గారపాటి పండు ఉప్పాడ నూక రత్నం, రంకి రెడ్డి లక్ష్మి, నల్లా రామలక్ష్మి, నల్లా వెంకట లక్ష్మి,సత్యవాడ అరుణ, మాచర్ల వెంకట లక్ష్మి తదితరులు వున్నారు.

### ఎన్నికలు హామీలను

## తుంగలోకి తొక్కిన కూటమి ప్రభుత్వం

- కరెంట్ చార్జీలు పెంపుపై పోరుబాట
- పిల్లి సూర్యప్రకాష్



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైఎస్ ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పిలుపు మేరకు రామచంద్రపురంలో పోరుబాట కార్యక్రమాన్ని ప్రారం భించారు. సోమవారం వైసిపి ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ ఆ పార్టీ పట్టణ కార్యాలయం నుంచి వందలాది నాయకులు,కార్యకర్తలతో కలిసి కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వైసీపీ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్దకు వచ్చి దివంగత నేతకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలను అన్నిటిని తుంగలోకి తొక్కి ప్రజల నెత్తిన విద్యుత్ చార్జీల రూపంలో గుది బండను మోపుతోందన్నారు. సుమారు 15 వేల 4వందలు కోట్ల భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధపడుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ చార్జీల మోత మోగిస్తుందంటూ,తన ప్రభుత్వం లో అయితే చార్జీలు పెంచను. అవసరమైతే తగ్గిస్తాను.అని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు తాను చేస్తున్నదేమిటి అని సూర్య ప్రకాష్ ప్రశ్నించారు.విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు వైయస్సార్ సిపి ఉద్యమాలు చేస్తూనే ఉంటుందని ఆయన అన్నారు.అనంతరం ఏపీ ఈ పి డి సి ఎల్ డివిజనల్ కార్యాలయానికి కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి నిరసన తెలుపుతూ డిఈకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తపేట ఆర్డివో పి.శ్రీకర్


**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ను సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట ఆర్డీవో పి. శ్రీకర్ కోరారు. శుక్రవారం పెనికేరు లో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతుల నుంచి వినతులు స్వీకరించారు. రైతులకు ఏ సమస్య వచ్చినా రెవిన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన వ్యాఖ్యా నించారు.

గ్రామంలో పంట కాలువలో గృహ వ్యర్థాలు మురుగునీరు కలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని కాలువ శివారు భూముల కు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై మురుగు నీటిపారుదల ఏఈ సుబ్రహ్మణ్యం తో మాట్లాడుతూ వెంటనే సమస్యను పరిష్కరించ మని అన్నారు. ఎస్సీ ఏరియాలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు అధికారులను ఆదేశించారు. గ్రామంలో శు క్రవారం జరిగిన సదస్సుకు సంబంధించి రీ సర్వేకు సంబంధించి 8 పిటిషన్లు రైతుల నుంచి అందాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో ఆదేశించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు, డిప్యూటీ తాసిల్దార్ సుబ్బరాజు, సర్వే యర్లు రెవిన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఆర్థిక సంస్కర్త.. గొప్ప రాజనీతిజ్ఞుడు

## మన్మోహన్ చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రధాన మంత్రిగా మన్మో హన్‌సింగ్ తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం పేదల జీవితాల్లో వెలుగు నింపింది సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, పారిశ్రామిక అభివృద్ధి కొరకు సెజ్ ఏర్పాటు వంటి ఎన్నో కొత్త చట్టాలను తెచ్చారు



ఈ దేశానికి మన్మోహన్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయనకు నివాళులర్పిస్తున్నా ము అని అన్నారు ఈ కార్యక్రమంలో బూసి భాస్కరరావు, పల్లికొండ సుధీర్, చోడపనీడి భాస్కరరావు, కాసా విజయ సాగర్, ముత్యాల బాబ్జి, బూసి విష్ణు మూర్తి, నిమ్మకాయల చిన్నయ నాయుడు, ఎలిశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గోన్నారు.

## దేశ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మాజీ ప్రధాని డా.మన్మోహన్‌సింగ్

ఆయన మృతికి కార్మిక శాఖ మంత్రి సుభాష్ సంతాపం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశ ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించిన ఘనత స్వర్గీయ డా.మన్మోహన్ సింగ్ దేనని, ఆయన మరణం యావత్ భారతదేశానికి తీరనిలోటని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ ప్రధానిగా, ఆర్బీఐ గవర్నరుగా, ఆర్థిక శాఖ మంత్రి గా, మన్మోహన్ సింగ్ ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కొనియాడారు. 1991లో మన్మోహన్ సింగ్ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ గతిని మార్చాయని అన్నారు. నరేగా చట్టం ద్వారా పేదలకు ఉపాధి చూపించారని, ఆర్టీఐ చట్టం -2005 ద్వారా సమాచార విప్లవానికి బీజం వేశారని గుర్తు చేశారు. అలాగే విద్య హక్కు చట్టం, జాతీయ ఆహార భద్రత చట్టం, జాతీయ ఆరోగ్య మిషన్ వంటి చట్టాలను రూపొందించి అమలు



చేశారన్నారు. ఆర్థిక రంగంలో డా. మన్మోహన్‌సింగ్ స్ఫూర్తిని కొనసా గించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రగతికి మన్మోహన్‌సింగ్ చేసిన సేవల ను మరువలేమని, ఓ రాజనీతిజ్ఞుడు, గొప్ప ఆర్థిక సంస్కరణకర్తను దేశం కొల్పో యిందని, ఆయన అందించిన సేవలను కొనియాడారు. స్వర్గీయ మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు మంత్రి సుభాష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## యుటిఎఫ్ భవనంలో ఎమ్మెల్సీ గురుమూర్తి విజయోత్సవ సభ



**కాకినాడ, తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గురుమూర్తి ఎమ్మెల్సీగా విజయం సాధించారు. కాకినాడ యుటిఎఫ్ భవనంలో ఎమ్మెల్సీ గోపి మూర్తి విజయోత్సవ సభ జరిగింది. ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వళ్ళు రాజబాబు గోపి మూర్తి విజయోత్సవ సభలో యూటీఎఫ్ భవనంలో పాల్గొన్నారు. ఒళ్ళు రాజబాబు మాట్లాడుతూ ఎమ్మెల్సీగా విజయం సాధించిన గోపి మూర్తి ఉపాధ్యాయుల సూచనలు సలహాలు మేరకు ఉపాధ్యాయ వృత్తికి అన్ని విధాల సహాయ సహకారాలు గోపి మూర్తి అందించాలని ఆకాంక్షించారు. ఈ సభలో యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్‌సింగ్ మృతికి వైసిపి సంతాపం



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ ప్రధాన మంత్రి,ప్రఖ్యాత ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు, మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మండపేట విజయ లక్ష్మినగర్ లోని వైసిపి కార్యలయం వద్ద శుక్రవారం సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి,వైసిపి నాయకులు రెడ్డి రాధాకృష్ణ, వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, కర్రీ పాపా రాయుడు, దూలం వెంకన్న బాబు , టౌన్ వైసిపి కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా, వైసీపీ ముస్లిం మైనారిటీ ప్రెసిడెంట్ షేక్ గౌస్ మొహిద్దీన్,నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## మండపం వైకాపా కార్యకర్తలపై మూకుమ్మడి దాడి

- బాధితులకు తుని ఏరియా ఆస్పత్రిలో చికిత్స
- సాయంత్రం 6 గంటలకు విడుదల



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అధికార ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం పెంచిన గృహ విద్యుత్తు వినియోగ బిల్లుల ధరలకు నిరసన ఉద్యమానికి తరలి వెళ్లేందుకు సన్నద్ధ మవుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు వ్యక్తులపై ఓ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు దారికాచి అనూహ్యంగా మెరుపు దాడి చేసారు. ఈ ఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మండపం గ్రామంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు జరి గింది. క్షతగాత్రులు తుని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. వీరి ఆరోగ్యం నిలకడగా ఉంది. రాష్ట్ర ప్రజలపై అదన పు విద్యుత్ భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా శుక్రవారం ఉదయం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపును ఇచ్చింది. ఈ పిలుపును అందుకుని నిరసన ఉద్యమా నికి సర్పంచ్ కూనిశెట్టి మాణిక్యం ఇంటి నుంచి అందరూ కలిసి వెళ్ళాలని గ్రామ పార్టీ నిర్ణయించింది. గ్రామంలోని శాంతి భద్రతల పరిరక్షణకు స్థానిక నూకాలమ్మ గుడి దిబ్బ కూడలి, శ్రీ సీతారాముల ఆలయం కూడలిలోనూ ప్రత్తిపాడు పోలీసు సర్కిల్ పరిధిలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, రౌతులపూడి, అన్నవరం పోలీసు స్టేషన్ల నుంచి 11 మందిని మోహరింప చేసారు. ఐతే సాంకేతిక కారణాల వల్ల వీరికి సాయంత్రం వరకు విధి విధానాలను నిర్దేశించ లేదు. పూర్తి వివరాలను పోలీసులే వెల్లడించాల్సి ఉంది.

## తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు అత్యవసర సమావేశమైన తెలుగుదేశం పార్టీ మండల కమిటీ



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరండివిజన్, కూనవరం మండలంలో ఈరోజు తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు బరపాటి ప్రకాష్ రావు అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది గత కొన్ని రోజులుగా మీడియాలో ఎమ్మెల్సీ అనంతబాబు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి స్థానిక ఎమ్మెల్యే శిరీష దేవి భర్త మటమ్ భాస్కర్ పై లేనిపోని ఆరోపణలు చేస్తూ ఉండడంతో వాటిని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బరపాటి ప్రకాష్ రావు ప్రకటనా విడుదల చేసింది వైఎస్ఆర్ పార్టీ నాయకులు వ్యక్తిగత దుసనలు దిగడంతో వారు సమావేశమైనట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు మాట్లాడుతూ నిజంగా ఎడవెల్లి భాస్కరరావు తప్పు చేసి ఉంటే గత ఐదేళ్ల పరిపాలనలో మీరేం చేశారు ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు ,మాజీ మండల అధ్యక్షులు గడేశుల ప్రేమ్ చంద్ ,చెలికాని ఉమా మహేశ్వరరావు ,సీనియర్ నాయకులు ,పారి సోమయ్య ,బండారు సాంబయ్య, యూనిట్ ఇన్చార్జులు మోసం రాము, దాసరి నాగేశ్వరరావు, బూత్ ఇన్చార్జులు హెచ్ రాము,పల్లంటి రామకృష్ణ ,బోడ వెంకటేశ్వర్లు, జగని విజయ్, మడకం చిన్ని ,మొట్టెం శ్రీరామ్మూర్తి ,కారం రాముడు, ఎడ్ల రాంబాబు ,ఎడ్ల వెంకటేశ్వర్లు, నాచుపల్లి వెంకటేశ్వర్లు ఏడుకొండలు, బర్ల నాగరాజు, సీలం వెంకటేష్,అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## వాలంటరీ సమస్యలు పరిష్కరించకపోతే అసెంబ్లీ ముట్టడి చేస్తాం



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు డివిజన్ పరిధిలో నాలుగు మండలాల్లో ఉన్న వాలంటరీ సమస్యలు పరిష్కరించాలని రెండో రోజు రిలే నిరాహార దీక్షని కూనవరం వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థని తీసుకొచ్చింది. గత ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థ ద్వారానే అన్ని సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు అందజేయడం జరిగింది. గత ప్రభుత్వం వాలంటరీ వాళ్ళని మోసం చేసింది కూటమి ప్రభుత్వం అధికారం రాగానే వాలంటరీ కు గౌరవ వేతనంగా పదివేల రూపాయలు ఇస్తామన్న మాట ఎక్కడికి పోయిందని అన్నారు. వాలంటరీ కి ఉద్యోగ భద్రత కల్పించాలి. పెండింగ్ వేతనాలు చెల్లించాలి. బలవంతపు రాజీనామా చేయించిన వారిని తిరిగి మళ్లీ వీధిలోకి తీసుకో వాలి. బలవంతపు రాజీనామా చేయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ ముట్టం రాజయ్య. చింతూరు మండల ఎంపీపీ సవలం అమల. వైస్ ఎంపీపీ చిన్ని .వాలంటరీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పొడియన్ జానీ. నాలుగు మండలాల వాలంటరీ యూనియన్ మండల అధ్యక్షులు కార్యదర్శులు. కలుములు మహేష్. సాదులు రామిరెడ్డి . కుమార్. బద్రు. నాగరాజు. పద్మావతి. శాంతి. దుర్గారావు. వనరాజ్. తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో అద్భుత ప్రతిభ కనబర్చిన శ్రీవాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల కాకినాడలో విక్టరీ షోటోకాన్ కరాటే అసోషియేషన్ వారు నిర్వహించిన మూడవ జాతీయస్థాయి కరాటే కాంపిటీషన్స్ లో శ్రీవాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి 17 పతకాల్ని కైవసం చేసుకున్నారు. జూనియర్ కటాస్ విభాగంలో 7గురు విద్యార్థులు బంగారు పతకాల్ని, 6గురు విద్యార్థులు రజత పతకాల్ని, 4గురు విద్యార్థులు కాంస్య పతకాలను సాధించి మరోకసారి శ్రీవాగ్దేవి విద్యార్థులు చదువుతో పాటుగా అన్ని విభాగాలలో రాణించ గలరని నిరూపించారు. శుక్రవారంనాడు స్కూల్ ప్రాంగణంలో డైరక్టర్ పరసా భరత్, ప్రిన్సిపాలు డా? శ్రీష్టి శ్రీరామచంద్రమూర్తి, హెచ్.యమ్ పిచ్చిక సుబ్రహ్మణ్యం పతక విజేతల్ని, కరాటే శిక్షకులు డి. సాయిబాబుని సభాముఖంగా అభినందించారు. ఈ సందర్భంగా డైరక్టర్ పరసా భరత్ మాట్లాడుతూ విద్యార్థులకు కరాటే వంటి విభాగాలలో విధిగా శిక్షణను అందించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, చురుకుదనం, ఏకాగ్రత వృద్ధిచెందుతాయనే ఉద్దేశ్యంతో పాఠశాలలో కరాటే శిక్షణను ప్రారంభించామని, అందుకు తార్కాణంగా విద్యార్థులు మెళకువల్ని అభ్యసించి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి శ్రీవాగ్దేవి స్కూల్ ప్రత్యేకతను మరొకసారి చాటిచెప్పారని తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా?శ్రీష్టి శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ ఈ కాంపిటేషన్లో సుమారు 17మంది విద్యార్థులు పతకాలు సాధించడం ఎంతో హర్షణీయమని, కరాటే శిక్షణలో శ్రీవాగ్దేవి స్కూల్ చూపిస్తున్న చొరవను ప్రశంశిస్తూ అసోషియేషన్ వారు షీల్డ్‌ను బహుకరించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థి సంపూర్ణ వికాసానికి, విద్యాభ్యాసంతో పాటుగా విద్యార్థి ఎదుగు దలకు తోడ్పడే అన్నిఅంశాల్లో శ్రీవాగ్దేవి స్కూల్ శిక్షణ, సహకారం అత్యుత్తమమని పతకవిజేతలు మరొకసారి నిరూపించారని అన్నారు.

## మృతుని కుటుంబానికి జమాల్ ఖాన్ సిటి ట్రస్ట్ 5000 వితరణ



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని నర్సంపేట గ్రామానికి చెందిన భద్రం అనారోగ్యం కారణంగా మరణించడంతో ఆ కుటుంబం ఆసరాని కోల్పోయింది. విషయం తెలుసుకున్న జెకేసిటి ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ 5000 రూపాయల నగదును భార్య కృష్ణవేణికి జెకె సీట్లు ట్రస్ట్ సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు, పోడియం అప్పారావు, బరపాటి ప్రకాశరావు, గడేసుల ప్రేమ్ చంద్, చెలికాని ఉమామహేశ్వర రావు ట్రస్ట్ సభ్యులు షేక్ రసూల్,సోడే రమేష్,పరిటాల అరుణ,వెంకన్న,కర్రీ సుదర్శన్ రావు, మన్నే సందీప్, మడకం చిన్ని,సోయం రఘునాధ్, సోడే రావణయ్య, సోయం చందర్ రావు,సోయం సీతయ్య, సోయం వెంకటేష్,సోడే కళ్యాణ్,సోడే సీతయ్య, కిచ్చా చంద్రయ్య, కారం వినోద్, సోడే బుచ్చిరాజు, సోడే చిన్నరాం పాల్గొన్నారు.

## టేకులబోరు గ్రామంలో పేసా ఎన్నిక జరపాలి

- సిపిఎం పట్టణ కార్యదర్శి కొండా ఈశ్వర్లు



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో ఏజెన్సీ ఐదవ షెడ్యూల్ ఏరియాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పీసా కమిటీ ఎన్నికలు మాస్ పేరుతో గిరిజనులకు దక్కాల్సిన హక్కులను జనాభా సరిపడా లేరనే సాకుతో నిలిపివేయడం మంచి పద్ధతి కాదని ఈరోజు కూనవరం అత్యవసర శాఖ సమావేశంలో శాఖ కార్యదర్శి కొండ ఈశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు తాళ్లూరు శ్రీనివాసరావు సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, గడ్డిపాటి షణ్ముఖరావు,నోముల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## రంపచోడవరం విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడిలో ఎటపాక వైకాపా నాయకులు

- గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గ కేంద్రాలలో విద్యుత్ సబ్‌స్టేషన్ల ముట్టడిలో భాగంగా శుక్రవారం రంప చోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ (బాబు), మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మిల ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఎటపాక మండలానికి చెందిన వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు రంపచోడవరం విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడిలో పాల్గొని సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రజల మీద పడ్డ విద్యుత్ భారాన్ని వెంటనే తగ్గించాలని , ఎస్సీ , ఎస్టీలకు ఇస్తున్న 200 యూనిట్ల సబ్సిడీని మళ్లీ తిరిగి పునరుద్ధరించాలని, వెంటనే విద్యుత్ చార్జీలను తగ్గించాలని రంప చోడవరం సబ్ స్టేషన్ డివిజనల్ ఇంజనీర్ కు ప్రజల సమక్షంలో అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి , నెల్లిపాక ఎంపీటీసీ బూరం అంజలి , వైకాపా జిల్లా కార్యదర్శి దామెర్ల రేవతి, రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), వైకాపా మండల నాయకులు శీలం నాగేశ్వరరావు, వైకాపా మండల మహిళా కార్యదర్శి గుడిమల్ల నాగలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## మస్కట్‌లో చిక్కుకున్న కాకినాడ జిల్లా మహిళ

### స్వగ్రామానికి రప్పించిన మంత్రి నారా లోకేష్

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పోలేకుర్రు పంచాయతీ పరిధి తూర్పు పేట గ్రామానికి చెందిన వాసంశెట్టి పద్మ అనే మహిళ గత ఏడాది ఏప్రిల్ నెలలో ఏజెంట్ ద్వారా మస్కట్ వెళ్లారు. మస్కట్ వెళ్లి ఏడు నెలలు గతించిన, ఆమెకు పని ఇవ్వలేదు 7 నెలలుగా జీతం కూడా లేదు, ఇండియాకు వెళ్లిపోతాను అంటే రెండు లక్షల రూపాయలు కట్టమన్నారని చెప్పారు. నాలుగు రోజుల పాటు జైల్లో ఉంచినట్లు ఆమె తెలిపారు. పోలేకుర్రు తెలుగుదేశం పార్టీ నాయకులకు సమాచారం ఆమె ఫోన్లో అందించగా, మండల టిడిపి నాయకుడు జక్కల ప్రసాద్ బాబు కుమారుడు జక్కల అఖిల్ ట్విట్టర్ ద్వారా మంత్రి నారా లోకేష్ సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్ ఆమెను మస్కట్ నుండి ఇండియాకు రప్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు సహకారం అందించిన మంత్రి నారా లోకేష్, ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, స్థానిక టిడిపి నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కల ప్రసాద్ బాబు, వడ్లమూరి సతీష్, దున్నా సింహాద్రమ్మ, వనమాడి రాంబాబు, గుత్తాల రాంబాబు, సతీష్ ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నంలో పీసా గ్రామసభ ఏర్పాటు

- సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ అధ్యక్షతన
- పీసా గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడిగా సాగర్,కార్యదర్శిగా సురేష్ ఎన్నిక



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలోని పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలో శుక్రవారం పీసా గ్రామసభను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ అధ్యక్షత వహించగా, పీసా గ్రామకమిటీ ఎన్నికను ప్రత్యేక అధికారి, వెలుగు ఏపీఎం అప్పారావు, పంచాయతీ కార్యదర్శి పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికలో పీసా గ్రామకమిటీ ఉపాధ్యక్షుడిగా బుద్ధ సాగర్ , కార్యదర్శిగా వలవల సురేష్ కుమార్ ఎన్నికయ్యారు. పీసా కమిటీలో ఎన్నికైన సభ్యులకు అధికారులు ఎన్నిక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పురుషోత్తపట్నం గ్రామ కమిటీ అధ్యక్షులు చేకూరి వెంకట రమేష్, రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు విజ్జిగిరి రవితేజ, సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రూ. 1.15 కోట్లతో ల్యాబ్స్, ప్లేయింగ్ ఫీల్డ్స్ నిర్మాణం

### జిల్లా ఎస్.ఎస్.ఏ. ఏపీసీ. వేణుగోపాల్‌రావు వెల్లడి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వ శిక్షా అభియాన్ (ఎస్.ఎస్.ఏ) పథకంలో కాకినాడ జిల్లాలోని వివిధ జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో రూ.1.15 కోట్లతో ల్యాబ్స్ ఏర్పాటు, ప్లేయింగ్ ఫీల్డ్స్ నిర్మాణం చేపడుతున్నామని జిల్లా డిప్యూటీ కలెక్టర్, జిల్లా ఎస్.ఎస్.ఏ. ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రావు వెల్లడించారు. తాజాగా మంజూరైన ఈ నిధులతో ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగు తున్నాయి అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ, జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలను ఆయన బృందం శుక్రవారం ఉదయం ఆకస్మికంగా సందర్శిం చారు. కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయ లో నూతన భవనానికి ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు, కట్టడాల మరమ్మతు పనులను, జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మాణం ఔతోన్న ప్లేయింగ్ ఫీల్డ్స్ (వాలీబాల్, కబడ్డీ కోర్టు) నిర్మాణ పనులను వేణుగోపాలరావు బృందం పరిశీలించింది. ఈ పాఠశాలకు ప్రహరీ గోడల నిర్మాణానికి కొలతలను తీసారు. నిర్మాణాలకు సంబంధించి తగు సూచనలు, జాగ్రత్తలు చెప్పి, నిర్మాణ అభివృద్ధి పనులను వేగవం తం చేయించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈ అధికారుల బృందం "విశ్వం వాయిస్" విలేఖరి జక్కల నాగసత్య నారాయణతో మాట్లాడుతూ ఈ వివరాలను వెల్లడిం చింది. శంఖవరం, ప్రత్తిపాడు, ఉప్పాడ కొత్తపల్లి, గండేపల్లి, తాళ్ళరేవు జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో నూతనంగా ల్యాబ్స్ ను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఒక్కో ల్యాబ్ కూ రూ. 23.1 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది అన్నారు. ఈ అధికారుల బృందం వెంట జిల్లా ఎస్.ఎస్.ఏ.ఈఈ. కె.వెంకటరాజు, ఏఈ. పి.మాణిక్యం, శంఖవరం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ప్రిన్స్ పాల్ బీరా బాలామణి కుమారి, శంఖవరం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయిని విద్యాలంకృత, ఫిజికల్ డైరెక్టర్లు పద్మప్రియ, హరికృష్ణ, ఫిజిక్స్ ఉపాధ్యాయుడు జగ్గారావు ఉన్నారు.

## కరాటేలో ప్రతిభ కనబర్చిన భాష్యం విద్యార్థులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల కాకినాడలో జరిగిన విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ వారు నిర్వహించిన మూడవ జాతీయ స్థాయి కరాటే పోటీలలో ముమ్మిడివరం భాష్యం స్కూల్ చెందిన 20 మంది విద్యార్థిని విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ ఎన్. నాగేంద్ర తెలిపారు జూనియర్ కటాస్ విభాగంలో 20 మందిపాలు గోన్నారనీ, వీరిలో 8 మంది స్వర్ణ 7 మంది రజిత 5 మంది విద్యార్థులు కాంస్య 5 పథకాలను కైవసం చేసుకున్నట్లు ఛాంప్స్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి వివరించారు. తెలియ జేసారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ దేశంశెట్టి సాయి బాబును మరియు విజేతలను భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్ జోనల్ ఇంచార్జ్ జె వి శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## బిజేపి నేత అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి నివాళి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భరతమాత ముద్దుబిడ్డ, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి సందర్భంగా ఘనంగా బిజేపి కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన బిజెపి రాజమండ్రి జిల్లా అధ్యక్షులు బొమ్మలు దత్తు,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి,బోర రామచంద్ర, వీర వీరాంజనేయులు, బేతిరెడ్డిఆదిత్య, అతిరం కాకరాల పవన్ కుమార్, నందివాడు సత్యనారాయణ, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిషోరి బాలిక వికాస్ పై అవగాహన సదస్సు



**చాగల్లు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయములో శుక్రవారం ఎంపీడీఓ అధికారి ఆర్. శ్రీదేవి అధ్యక్షతన కిషోరీ బాలిక వికాస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీదేవి మాట్లాడుతూ కిషోరీ బాలిక వికాస్ ప్రధాన ఉద్దేశం కిషోరీ (14-18 సంవత్సరాల మధ్య వయసున్న బాలికలు) వ్యక్తిత్వ అభి వృద్ధి, ఆరోగ్యం, విద్య, సామాజిక స్థాయిలో భాగస్వామ్యాన్ని పెంచడం.
బాలికలకు ఆరో గ్యం, పోషకాహారం, లైఫ్ స్కిల్స్, హక్కులు వంటి వాటిపై అవగాహన పెంచాలని తెలిపారు. బాలికలకు ఆరోగ్య పరీక్షలు, పోష కాహారం, శారీరక అభివృద్ధి కోసం సూచనలు ఇవ్వడం, బాలికా విద్యను ప్రోత్సహించడం, స్కిల్స్ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం, లైం గిక వేధిం పులు, ఇతరఅన్యాయాలకు తగిన నివారణ చర్యలు తీసుకోవడం గురించి అవగాహన కలిపించడంపై అంగన్వాడీలకు, ఆశావర్కర్లకు వివరించారు .



# తక్షణం విద్యుత్ చార్జీలు తగ్గించాలి

### ఎంపీ భరత్ రామ్

- నాడు చెప్పిందేంటి ఇప్పుడు చేస్తున్నదేంటి
- గతంలో విద్యుత్ ఉద్యమంలో కాల్పులు జరిపించిన ఘనత చంద్రబాబుదే
- కరెంట్ ఆఫీస్ దగ్గర దగ్గర భారీ ఎత్తున నిరసన





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్నికల ముందు నాణ్యమైన విద్యుత్ ఇస్తానని,విద్యుత్ చార్జీలు పెంచబోనని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు ప్రజలపై 15వేల కోట్ల రూపాయల భారం మోపడం దారుణమని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ విమర్శించారు. దీన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగ వైసిపి శ్రేణులు నిరసన చేపట్టినట్లు చెప్పారు. పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గోదావరి గట్టు కరెంట్ ఆఫీస్ దగ్గర భరత్ రామ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిరసన చేపట్టారు. ఆఫీసు ఎదుట భైఠాయించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. మాజీ మంత్రి జిల్లా వైసిపి అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంట్ కోఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్,రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిలరెడ్డి,పార్టీ నాయకులు నక్కా శ్రీనగేష్, అడపా శ్రీహరి,గుర్రం గౌతమ్, గిరజాల బాబు,పోలు విజయలక్ష్మి,దాసి వెంకట్రావు, కానుబోయిన సాగర్, మజ్జి అప్పారావు, బిల్డర్ చిన్నా, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ గతంలో విద్యుత్ చార్జీలు పెంచేసి ప్రజలపై పెను భారం మోపినపుడు ఆందోళన చేసిన ప్రజలపై కాల్పులు జరిపించి ముగ్గురు ప్రాణాలు కోల్పోవడానికి చంద్రబాబు కారణమయ్యారని అన్నారు. ఈ ఉదంతాన్ని ప్రజలెవరూ ఇంకా మర్చిపోలేదన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు భేషరతుగా తగ్గించాలని ఆయన డిమాండ్ చేసారు. పెంచిన చార్జీలు ఉపసంహరించుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. గతంలో జగ్మోహన్ రెడ్డి ఏవిధంగా పథకాలు అమలుచేశారో ఇప్పటికే ప్రజలు వాస్తవాలు తెలుసుకుంటున్నారని ఆయన అన్నారు. కూటమి వచ్చాక గడిచిన ఏడునెలల్లో ఒక్క పథకం కూడా అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ఫలితంగా ప్రజలు విలవిలలాడుతున్నారని మాజీ ఎంపీ భరత్ రామ్ అన్నారు. ప్రజలు దగ్గర డబ్బులు లేకపోవడంతో దసరా, దీపావళి, క్రిస్మస్ వరుస పండుగలు వచ్చినా సరే, వ్యాపారులెవరికీ సరైన వ్యాపారాలు లేకుండా పోయాయని ఆయన వాపోయారు.ఇలాంటి దారుణ పరిస్థితికి నెట్టిన చంద్రబాబు ఇప్పటికైనా పద్దతి మార్చుకుని కరెంట్ చార్జీలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేసారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

## నందెపు ఆధ్వర్యాన వైకాపా శ్రేణులు ఆందోళన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని, తగ్గిస్తామని బూటకపు హామీలు ఇచ్చి, ఇప్పుడు ప్రజలపై విద్యుత్ ఛార్జీల పెనుభారాన్ని మోపడం దుర్మార్గమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇన్‌చార్జి గూడూరి శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే, రుడా మాజీ ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, డిసిసి మాజీ అధ్యక్షులు ఆకుల వీర్రాజు,వైసిపి నగర మాజీ అధ్యక్షులు నందెపు శ్రీనివాస్‌లు తీవ్రంగా మండిపడ్డారు.విద్యుత్ ఛార్జీల బాదుడుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా వైసిపి నగర మాజీ అధ్యక్షులు నందెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక వైజంక్షన్ డి5 సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం వైసిపి శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. వైజంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించడంతో పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం వైజంక్షన్ డి5 సబ్‌స్టేషన్‌లోని అధికారులకు పెంచిన విద్యుత్ చార్జీలను, ట్రూఆఫ్ చార్జీలను ఉపసంహ రించుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు గూడూరి శ్రీనివాస్,రౌతు సూర్యప్రకాశరావు,ఆకుల వీర్రాజు, నందెపు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రజలతో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6నెలల్లోనే రాష్ట్ర ప్రజలపై రూ.15వేల కోట్ల భారాన్ని మోపిందన్నారు. ఉచిత ఇసుక, మద్యం పాలసీలతో ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను ఉప సంహరించుకోవాలని, విద్యుత్ బిల్లులపై వివిధ చార్జీల పేరుతో అధికమొత్తాలను వసూలు చేసే విధానాన్ని విడనాడాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీల నుండి తప్పించుకోవాలనే ప్రభుత్వం చూస్తుందని,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలిచి పోరాడు తుందన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో వైసిపి నాయకులు అడపా అనిల్‌కుమార్,కోడి కోట,మాజీ కార్పొరేటర్‌లు ఇసుకపల్లి శ్రీనివాస్,అరవ సురేష్‌కుమార్, చాంబర్ గౌరవ కార్యదర్శి ఆకుల శ్రీను,నాయకులు మద్దాల రవిశంకర్, పెంకే సురేష్, ఉప్పాడ కోటరెడ్డి, వలవల చిన్ని, పురంశెట్టి ప్రసాదనాయుడు,కుక్క తాతబ్బాయి, నీలం ఆనంద్, కురిమిల్లి స్వరూప్, మేడబోయిన సునీల్, వంకాయల సత్తిబాబు, జెకె అరుణ్, బుద్దాలరాజు, మాసా రామ్‌జోగ్,కస్సే రాజేష్, నల్లా రాజేష్,గొట్టుముక్కల రాజు, పడాల శ్రీను,వంటెద్దు సూరిబాబు,పచ్చిగోళ్ళ సురేష్, ఆసపు సత్యనారాయణ, అందనాపల్లి సత్యనారాయణ, పెదిరెడ్లి శ్రీనివాస్,నీలం గణపతి, కర్రి వెంకటరెడ్డి,ఆరిపుల్లా ఖాన్, ఉడుముల ఉమా,కోటి,శ్రీను, ప్రసాద్, ఆటో కార్మికులు, పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం గొప్ప ఆర్థికసంస్కర్తను కోల్పోయింది

### డాక్టర్ ఎల్ల శ్రీనివాస్ వడియార్

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్మోహన్ కు ఘనంగా నివాళులు**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని ఆయన మరణం దేశానికి తీరనిలోటు అని కాంగ్రెస్ పార్టీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ ఎల్ల శ్రీనివాస్ వడియార్, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ డాక్టర్ వడియార్ తదితరులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శుక్రవారం రాజానగరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ శ్రీనివాస్ వడియా ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వడియార్ మాట్లాడుతూ దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి వలసలను నివారించారని, నేడు ఎంతోమందికి జీవనాధారంగా ఉందన్నారు. ప్రధానమంత్రిగా ఉన్న పది ఏళ్ల పాటు ఎటువంటి మచ్చ లేకుండా, ఎన్నో ఆర్థిక సంస్కరణ ప్రవేశపెట్టి దేశం ఆర్థిక ఒడిదుడుకులను తట్టుకుంటూ ప్రగతి పథంలో నడిపించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పీసా ఉపాధ్యక్షులుగా కుండ్ల సురేష్ రెడ్డి, కార్యదర్శిగా బడిగుంట రాజా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
పీసా గ్రామ కమిటీ ఉపాధ్యక్షులుగా కుండ్ల సురేష్ రెడ్డి,కార్యదర్శిగా బడిగుంట రాజా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా కొండ మొదలు గ్రామ పంచాయితీ సర్పంచ్ వేట్ల విజయ మాట్లాడుతూ పీసా గ్రామ సభ ఎన్నికలు అర్ అండ్ అర్ కాలనీ పెద్ద భీంపల్లి-2 కొండ మొదలు గ్రామంలోని కమ్యూనిటీ హాల్ నందు దేవీ పట్నం ఎలక్షన్ అధికారి పి.ప్రశాంతి,కొండ మొదలు గ్రామ పంచాయితీ సెక్రటరీ సతీష్ కుమార్, వీఆర్వో విఘ్నేష్,హెడ్ కానిస్టేబుల్ మడకం గంగ రాజు అధ్వర్యంలో నూతనంగా పీసా గ్రామ సభ ఉపాధ్యక్షులుగా కుండ్ల సురేష్ రెడ్డి,కార్యదర్శిగా బడిగుంట రాజా రెడ్డి ప్రజలందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఈ పీసా గ్రామ సభ ఎన్నికలకు కొండ మొదలు,తెలిపేరు,మెట్ట గూడెం,తాడి వాడ, తాళ్లూరు గ్రామాలలో 276 ఓటర్లలో 130 మంది ఓటర్లు హాజరైరనీ ఆన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్,బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర,ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమ హేంద్ర వరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ యలగాడ నాగేశ్వరరావు,బిజెపి కార్యదర్శి నడిపూడి భాను శంకర్ రెడ్డి,కుళ్ల శ్రీనువాసు రెడ్డి,నడిపూడి నాగేంద్ర రెడ్డి,నడిపూడి గాంధీ రెడ్డి, మిర్తివాడ పోసి రెడ్డి,చదల పార్వతి,అందాల పోశమ్మ, నడిపూడి భాస్కరమ్మ, నెరం స్వామి,కొనుతుల పాపాయమ్మ మరియు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వంగవీటి ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు

- రంగా వర్ధంతి సందర్భంగా కాపునాడు నివాళి
- పేదలకు, కార్మికులకు పండ్లు పంపిణీ



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: వంగవీటి మోహన రంగా ఆశయాలకు అను గుణంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటిపల్లి వెంకట రామారావు చెప్పారు.వంగవీటి వర్థంతిని పురస్కరించుకుని గురువారం రాజమండ్రి దేవిచౌక్ లోని కాపునాడు కార్యాలయంలో కాపునాడు నగర అధ్యక్షుడు విన్న వాసు ఆధ్వర్యంలో పేదలకు కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోటిపల్లి వెంకట రామారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా పేదల నాయకుడని, అందుకే కాపునాడు ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో కాపునాడు ఉమ్మడి గోదావరి జిల్లాల అధ్యక్షులు గుదే రఘు నరేష్,పార్లమెంట్ అధ్యక్షులు ముమ్మిడి వీరబాబు,రూరల్ అధ్యక్షులు దేశినీడి రాంబాబు, రాజానగరం అధ్యక్షులు కాలచక్ర రావు, టార్గెట్ స్టడీ సెంటర్ నిర్వాహకులు బాలకృష్ణ నాయుడు, ఉపాధ్యక్షులు దేవకవాడ చక్రపాణి, ప్రధాన కార్యదర్శి నల్లంశెట్టి వీరబాబు, కార్యదర్శి ర్యాలీ రామకృష్ణ,కోశాధికారి ఒరింకల సతీష్, రూరల్ నాయకులు పిల్ల దుర్గాప్రసాద్, మొండ్రెడ్డి ప్రసాద్, యువజన విభాగం ఉపాధ్యక్షులు కోరుమిల్లి నాయుడు, మహిళా విభాగం కార్యదర్శి గోపిశెట్టి విజయలక్ష్మి, నాయకులు మీసాల గణేష్, వై వి డి ప్రసాద్, అల్లాటి రాజు, గుండం శ్యాంసుందర్, మునగాల సత్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నర్సరీ ఒక ప్రయోగశాలే... ప్రతి రైతు ఓ శాస్త్రవేత్తే..!

**- కర్ణాటక రాష్టం హార్టికల్చర్ డి.డి విశ్వనాథ శర్మ**






కడియపులంక (కడియం), విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా కడియం మండలంలో విస్తరించిన ప్రతి నర్సరీ ఓ ప్రయాగశాలేనని, ప్రతి రైతు ఓ శాస్త్రవేత్తేనని కర్ణాటక రాష్ట్రం హార్టికల్చర్ డిడి విశ్వనాథ శర్మ పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రం పలు జిల్లాలకు చెందిన 25 మంది ఉద్యానవన శాఖ అధికారులు తూర్పుగోదావరి జిల్లా కడియం మండలంలో గల కొత్త మొక్కల ఉత్పత్తి కేంద్రాలైన శ్రీసత్యదేవ నర్సరీ,పల్ల వెంకన్న నర్సరీ, శ్రీ సత్య నారాయణ నర్సరీ,శ్రీ వెంకట శ్రీనివాస నర్సరీ,శ్రీ గౌతమి నర్సరీలలో నూతనంగా రూపుదిద్దు కుం టున్న పలు రకాల మొక్కలను శ్రీ దుర్గా నర్సరీ అధినేత పెద్దిరెడ్డి శ్రీనివాసు ఆధ్వర్యంలో పరిశీలించారు. నర్సరీ రైతులు రూపకల్పన చేస్తున్న పలు రకాల మొక్కల శాస్త్రీయ నామాలను ఆ మొక్కల వల్ల ఉపయోగాలను అడిగి తెలుసు కున్నారు. ఇక్కడ తయారవుతున్న మొక్కలు ప్రకృతిలో సంభవిస్తున్న కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రిస్తుందని నర్సరీ రైతులు వెల్లడించారు. వివిధ పళ్ళ జాతి మొక్కలతో పాటు సప్త వర్ణాల దళాలు, పుష్పాలుతో సూపరులను కనువిందు చేస్తున్న మొక్కలను పరిశీలించి ప్రపంచంలో గల వింతైన మొక్కలు ఈ ప్రాంతంలోనే ఉత్పత్తి చేయడం నర్సరీ రైతుల విజ్ఞానాన్ని అభినందించక తప్పదని పేర్కొన్నారు. అనంతరం కడియపులంక అంతర్రాష్ట్ర పూల మార్కెట్ ను పరిశీలించి మార్కెట్ విధి విధా నాలపై మార్కెట్ యాజమాన్యం నుండి అడిగి తెలుసుకున్నారు.
కర్ణాటక ఉద్యానవన అధికారులకు పుల్లా పెద్ద సత్యనారాయణ, గంగుమళ్ళ సత్యనా రాయణ, పల్లా సత్తిబాబు, మల్లు పోలరాజు,మార్గాని సత్య నారా యణ, చిలుకూరి త్రిమూర్తులు,మార్గాని వీరబాబు, పాఠంశెట్టి బాబ్జీ,పాఠంశెట్టి బూరయ్య రైతులు ఈ మొక్క యొక్క విశిష్టతను వివరించారు.

## యేసుక్రీస్తు వలె మానవాళి కరుణ, దయ, మానవత్వంతో ఉండాలి

**- బొమ్మూరులో జే సీ చర్చ్ క్రిస్మస్ వేడుకలు**



**రాజమహేంద్రవరం రూరల్ , విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమహేంద్రవరం,రూరల్ బొమ్మూరు గ్రామంలో క్రిస్మస్ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. రాజమండ్రి రూరల్ శాసనస భ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. దైవజనులు ఇజ్రాయిల్ రాజు దంపతులు,గ్రామ నాయకులు కామిని ప్రసాద్ చౌదరి,కామిని భాస్కర్ చౌదరి, మజ్జి పద్మ, పలివేల సత్యనారాయణ, ఉండవల్లి సతీష్, మరడాపు రాంబాబు, కంచర్ల లక్ష్మి, జెసి చర్చ్ సంఘస్తులు పేట పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ మానవ జాతి పాపాలను తొలగించడానికి ఏసుక్రీస్తు మానవ రూపంలో భూమిపైకి వచ్చిన రోజున క్రిస్మస్ వేడుకలను మనమంతా ఆనందంగా జరుపు కోవాలన్నారు. సాటి మనుషులనే కాక ఈ ప్రపంచంలో ఉన్న అన్ని ప్రాణుల పట్ల కరుణ, దయ, మానవత్వం కలిగి ఉండాలని అన్నారు. ఈసందర్బంగా ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్,తెలుగుదేశం ఎస్సి సెల్ జిల్లా నాయకులు పెనుమూచ్చి సురేష్ ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే బుచ్చ య్య చౌదరిని శాలువా కప్పి గజమాల వేసి ఘనంగా సత్కరించారు.

## స్టేట్ చాంపియన్ సిరి పావని అభినందించిన భాస్కరరామ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఇటీవల కాకినాడలో జరిగిన ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ అండ్ స్టేట్ చాంపియన్షిప్ పోటీలలో పాల్గొని అండర్ 17 బాలికల విభాగంలో స్టేట్ చాంపియన్గా గెలుపొందడమే గాక తూర్పుగోదావరి జిల్లా మహిళల టీం ఛాంపియన్షిప్ ని సాధించడంలో కీలక పాత్ర వహించిన గిడుతూరి సిరి పావనిను ,అండర్ 15 బాలికల టీం విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి తూర్పుగోదావరి జిల్లా టీం కు బ్రాంజ్ మెడల్ సాధించిన గిడుతురి తాన్యశ్రీ లను తూర్పుగోదావరి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు,ఏ పీ టి టి ఏ ఉపాధ్యక్షులు శ్రీవిశ్వనాథం భాస్కరరామ్ అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించే ఆయన మాట్లాడుతూ ఆటల వల్ల చదువుకి ఇబ్బంది కాదని, మరింతగా చదువులో రాణిస్తారని మీరు జాతీయ పోటీలలో కూడా రాణించి రాజమహేంద్రవరానికి మంచి పేరు తీసుకురావాలని చెబుతూ, గేమ్లో మరింత నైపుణ్యం పొందడానికి వారికి కొన్ని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు జే.వి.వి. అప్పారెడ్డి , కార్యదర్శి అండ్ కోచ్ వి.టి.వి. సుబ్బారావు,జి. సురేష్ కుమార్ పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY
GENERAL NEWS
శనివారం/28/డిసెంబర్/2024
www.viswamvoice.com



## రంగా ఆశయ సాధనకు
# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**రంగా కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి**
**రంగా మిత్రమండలి సభ్యులు మెండ సత్తులు,జేటీ రామారావు డిమాండ్**




**ధవలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** గురువారం ఉదయం ధవలేశ్వరం స్థానిక గరల్స్ హైస్కూల్ సెంటర్ వద్ద వంగవీటి మోహన్ రంగా విగ్రహం వద్ద మోహనరంగా 36వ వర్ధంతి కార్యక్రమం రాధా రంగా మిత్రమండలి సభ్యులు మాజీ ఉప సర్పంచ్ మెండసత్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రంగా అభిమానులు అందరూ పాల్గొని వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మెండసత్తులు మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో రంగా అభిమాని ఏపీ కాపు జేఏసీ చైర్మన్ జే.టి రామారావు పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కాపులు ఎంతో కృషి చేశారని. వంగవీటి మోహనరంగా వర్ధంతి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సాధనాల శివ,మెండ రాజేష్,శ్రీరంగం బాలరాజు, ఆళ్ల ఆనందరావు,ముత్యాల పోసి కుమార్,ముద్దాల అను,మేక సత్యనారాయణ,గరగ శ్రీను,ఎడ్ల వెంకటేష్,జంగాల వీధి ఫ్రెండ్ సర్కిల్ మరిస సూర్య ప్రకాష్, వడ్లమూడి కుమార్,అడపా శ్రీనివాస్, నారపరెడ్డి మురళి, మెహర్,పళ్ళ సత్యనారాయణ, వంగవీటి రంగా అభిమానులు ధర్నాల కోటేశ్వరరావు,డాక్టర్ చోలంగి సత్యగిరి, వంగవీటి రంగా అభిమానులు కాపు యువత పాల్గొన్నారు.

## పెంచిన టోల్ టాక్స్‌లను రద్దు చేయాలంటూ సీఐటీయూ నిరసన



**మంగళగిరి రూరల్ (గుంటూరు) :** పెంచిన టోల్ టాక్స్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం మంగళగిరి రూరల్ మండలం కాజా గ్రామంలో గల టోల్ ప్లాజా వద్ద ఆల్ ఇండి యా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్, సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్య క్రమంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య మా ట్లాడారు. టోల్ ప్లాజా వద్ద పెంచిన టోల్ చార్జీలను తగ్గించాలని, లోకల్ వాహనాలు వెళ్లే ప్రతిసారి చెల్లించాల్సిన టోల్ చార్జీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆర్ఎంపి వైద్యుడు బెన్నబాబుకు
# పురస్కార పంట



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రా మానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు పదిలం బెన్నబాబుకు అవార్డుల పంట పండుతోంది. విద్య, వైద్య రంగాల్లో ప్రజలకు మూడు దశాబ్దాలుగా అనేక సేవలను అందిస్తూ ఉన్నం దుకు ఆయనను అవార్డులు వరిసైతూనే ఉన్నాయి. డిసెం బర్ 24 న జాతీయ వినియోగదాలు దినోత్సవాన్ని పురస్కరించుకుని మనికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ తరపున డాక్టర్ మనికిరెడ్డి సత్యనారాయణ బెస్ట్ కన్స్యూమర్ అవార్డును బెన్నబాబుకు ప్రధానం చేసారు. అదేవిధంగా వైద్యుడు బెన్నబాబు పేదలకు చేస్తున్న సేవలను గుర్తించి డిశంబరు 27వ తేదీన ఛత్రపతి శివాజీ పురస్కార్ అవార్డును, గౌతమి బుద్ధ నేషనల్ అవార్డు, ఇంటర్నేషనల్ అవార్డులను బెన్నబాబుకు ప్రదానం చేసారు. తనకు అవార్డు బహూకరించిన మనికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మెన్ మనికిరెడ్డి సత్యనారాయణకు బెన్నబాబు కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన ఈ పురస్కారాలను అన్నవరం, పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు అంకితం ఇస్తున్నట్లు పదిలం బెన్నబాబు ప్రకటించారు.

## కాజులూరు రాంజీ నగర్, టీ మామిడాడ ఆర్యవటం ఒంటి తాడి లో క్రిస్మస్ వేడుకలు




కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్: కాజులూరు లోని పలు గ్రామాల క్రైస్తవ మందిరాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు.రంజిత్ ధన ఫ్రెండ్స్ సర్కిల్ కాజులూరు ఆధ్వర్యంలో రామచంద్రపురం జనసేన ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని వృద్ధులకు పేదలకు దుప్పట్ల పంపిణీ జరిగింది కాజులూరు డిసి లకాని కృష్ణ చైతన్య గారు సలాది వీరబాబు, చోడిశెట్టి శ్రీను పైడికొండల దుర్గ ,సంపత్, పోలిశెట్టి పెదబాబు, కూటి రంజిత్ కుమార్ కడిమి ధనరాజు బిల్లా శివ దండింగ్ ప్రసాద్ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు 30న దేహదారుఢ్య పరీక్షలు

**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్**

పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షల్లో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు పరుగు, లాంగ్ జంప్ మొదలగు పరీక్షల నిర్వహణకు అనువుగా గుంటూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పనులను జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్ గురువారం పరిశీలించారు. దేహదారుఢ్య పరీక్షలను 30న నిర్వహించన్ను నేపథ్యంలో అభ్యర్థులు మైదానంలోకి ప్రవేశించినది మొద లుకుని, వారు పరీక్షలు ముగించుకుని తిరిగి వెళ్లే వరకూ ప్రతి పరీక్ష ఘట్టాన్ని వారికి అర్థమయ్యే రీతిలో సూచించేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు, ఛాతీ, ఎత్తు కొలతలు పరీక్ష, అనంతరం దేహదారుఢ్య పరీక్షలు నిర్వహణ విధులకు కేటాయించబడిన పోలీస్ అధికారులు, సిబ్బందితో ఎస్పీ మాట్లాడారు. కానిస్టేబుల్ అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా విధులు నిర్వహించడంపై పలు సూచనలు చేశారు. పరిశీలనలో అదనపు ఎస్పీలు జి.వి.రమణమూర్తి, కె.సుప్రజ, హనుమంతు, డీఎస్పీలు సీతారామయ్య, అజీజ్ పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షలకు అదనంగా కొత్తగా మరోసారి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇవ్వగా వారికి ఈనెల 30న పరీక్షలు నిర్వహించనున్నారని అధికార వర్గాలు తెలిపాయి.

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు
## కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీర్ రిజ్వాన్



**చల్లపల్లి (కృష్ణా), విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మఅతి దేశానికి తీరని లోటని, కాంగ్రెస్ పార్టీ ఒక నిజాయితీగల నాయకుడిని కోల్పోయిందని సీనియర్ నాయకులు మీర్ రిజ్వాన్ అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఆయన మఅతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు.అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మీర్ రిజ్వాన్ మాట్లాడుతూ భారత ఆర్థిక శాఖ మంత్రిగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టించిన ఘనత మన్మోహన్ సింగ్ అని ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండేటి భాస్కర రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు జగ్గవరపు బాబురావు, మాజీ సర్పంచ్ వేములమడ నాగేశ్వరరావు, నాయకులు పరిసే వెంకటప్రసాద్, చల్లపల్లి వెంకటేశ్వరరావు, మహమ్మద్ అన్వర్ భాష,ఆకుల రాఘవరావు,మోపిదేవి వెంకట ేశ్వరరావు, చోరగుడి ప్రభాకర్ రావు, సయ్యద్ జావేద్, వేములమడ తదితర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఎటపాక నూతన ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన
# తెలుగు యువత నాయకులు



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎటపాక పోలీస్ స్టేషన్లో గురువారం బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై అప్పలరాజును తెలుగు యువత నాయకులు శుక్రవారం నాడు పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి దుశ్శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. తెలుగు యువత మాజీ జిల్లా నాయకులు శ్రీకాంత్ , తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు పాటి సంపత్ కుమార్ , పాలడుగుల నవీన్ నూతన ఎస్సై అప్పలరాజును కలిసిన వారిలో ఉన్నారు.

# ఆస్ట్రేలియా భారత్ నాలుగో టెస్టులో భారత్‌కు మళ్లీ దెబ్బ



బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్లు నాల్గో టెస్ట్ మ్యాచ్‌లో రెండో రోజు తలపడుతున్నాయి. అయితే టీమిండియా ఆటగాళ్లు బ్యాటింగ్ ఆరంభించిన కొద్ది సేపటికే షాక్ తగిలింది. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం. ఆస్ట్రేలియా భారత్ నాలుగో టెస్టులో భారత్‌కు మళ్లీ దెబ్బ.. మెల్‌బోర్న్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య బాక్సింగ్ డే టెస్టు కొనసాగుతోంది. ఇరు జట్ల మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇది నాలుగో టెస్టు. ఈ క్రమంలో శుక్రవారం రెండో రోజు మ్యాచ్ కొనసాగుతుండగా, ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉంది.ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 474 పరుగుల వద్ద ముగిసింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టులో తొలి ముగ్గురు బ్యాట్స్‌మెన్ హాఫ్ సెంచరీలు సాధించారు. దీని తర్వాత స్టీవ్ స్మిత్ తన టెస్టు కెరీర్‌లో 34వ సెంచరీని నమోదు చేశాడు. కెప్టెన్ పాట్ కమిన్స్ 49 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. రెండో రోజు ఆస్ట్రేలియా ఆరు వికెట్లకు 311 పరుగుల వద్ద ఆట ప్రారంభించింది.ఈరోజు నాలుగు వికెట్ల కోసం భారత బౌలర్లు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఈరోజు ఆస్ట్రేలియా 163 పరుగులు చేసి, నాలుగు వికెట్లు కోల్పోయింది. 140 పరుగుల వద్ద స్మిత్ ఔటయ్యాడు. భారత్ తరపున జస్ప్రీత్ బుమ్రా అత్యధికంగా నాలుగు వికెట్లు పడగొట్టాడు. కాగా, రవీంద్ర జడేజాకు మూడు వికెట్లు దక్కాయి. ఆకాశ్‌దీప్‌కి రెండు వికెట్లు లభించగా, సుందర్‌కు ఒక వికెట్ దక్కింది.టీమిండియాకు మొదటి దెబ్బఈ క్రమంలోనే మళ్లీ ఆటకు దిగిన భారత్ ఆటగాళ్లకు ఎనిమిది పరుగుల స్కోరులో తొలి దెబ్బ తగిలింది. ఓపెనర్‌గా రోహిత్ శర్మ విఫలమయ్యాడు. ఈ మ్యాచ్‌కు యశస్వితో కలిసి ఓపెనింగ్ చేశాడు. రెండో ఓవర్‌లో పాట్ కమిన్స్ వేసిన బంతికి బోలాండ్ క్యాచ్ ఔట్ అయ్యాడు. రోహిత్ మూడు పరుగులు మాత్రమే చేశాడు. రోహిత్ ఓపెనింగ్ కారణంగా శుభ్‌మన్ గిల్‌ను జట్టు నుంచి తప్పించారు. అయితే హిట్‌మ్యాన్ ఇప్పుడు ఫ్లాప్ అని మరోసారి రుజువైంది. ఈ క్రమంలోనే మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన రాహుల్ 24 పరుగులు చేసి ఔటయ్యాడు. దీంతో ప్రస్తుతం క్రీజులో యశస్వి ఉండగా, టీమిండియా స్కోర్ రెండు వికెట్ల నష్టానికి 51 పరుగులు.గొడవ జరిగిందా...తొలిరోజు మైదానంలో విరాట్ కోహ్లి, సామ్ కాన్‌స్టాస్ మధ్య గొడవ జరిగింది. కానీ కాన్స్టాస్ పెద్దగా పట్టించుకోలేదని, ఆస్ట్రేలియన్ ఇన్నింగ్స్ పదో ఓవర్ తర్వాత ఆటగాళ్లు ఎదురుగా వెళుతుండగా కోహ్లీ, కాన్స్టాస్ భుజాలు ఢీకొన్నాయని చెప్పాడు. ఆట ముగిసిన అనంతరం కాన్స్టాస్ మాట్లాడుతూ.. కోహ్లి తనను ఉద్దేశ్యపూర్వకంగా ఢీకొట్టలేదని చెప్పాడు. విరాట్ కోహ్లి అనుకోకుండా నన్ను ఢీకొట్టాడని వెల్లడించారు. క్రికెట్‌లో ఇదంతా సాధారణంగా జరుగుతూనే ఉంటుందన్నారు.టిక్కెట్ల సేల్..బాక్సింగ్ డే టెస్ట్‌లో మొదటి రోజు రికార్డు స్థాయిలో 87242 మంది ప్రేక్షకులు మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌కు చేరుకున్నారు.




బాక్సింగ్ డే టెస్టును ఆతిథ్య ఆస్ట్రేలియా ఘనంగా ఆరం భించింది. సిరీసలో ఇప్ప టిదాకా అంతగా ప్రభా వం చూపని టాపార్డర్ మెల్ బోర్న్ మైదానంలో కలిసి కట్టుగా కదం తొక్కింది. లబుషేన్ (72), స్మిత్ (68 బ్యాటింగ్), అరంగేట్ర టీనేజర్ కాన్‌స్టాస (60), ఖవాజా (57) ఇలా తొలి నలుగురు బ్యాటర్లు...ఆసీస్ ఆడేసుకుందిటాప్-4 బ్యాటర్ల హాఫ్ సెంచరీలు ఆకట్టుకున్న టీనేజర్ కాన్‌స్టాస తొలి ఇన్నింగ్స్ 311/6 బాక్సింగ్ డే టెస్టు మెల్‌బోర్న్: బాక్సింగ్ డే టెస్టును ఆతిథ్య ఆస్ట్రేలియా ఘనంగా ఆరంభించింది. సిరీసలో ఇప్పటిదాకా అంతగా ప్రభావం చూపని టాపార్డర్ మెల్‌బోర్న్ మైదానంలో కలిసికట్టుగా కదం తొక్కింది. లబుషేన్ (72), స్మిత్ (68 బ్యాటింగ్), అరంగేట్ర టీనేజర్ కాన్‌స్టాస (60), ఖవాజా (57) ఇలా తొలి నలుగురు బ్యాటర్లు అర్ధసెంచరీలతో బ్యాట్లు ఝుళిపించారు. దీంతో గురువారం ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 6 వికెట్లకు 311 పరుగులు సాధించింది. క్రీజులో స్మిత్‌తో పాటు కమిన్స్ (8 బ్యాటింగ్) ఉన్నాడు. బుమ్రాకు మూడు వికెట్లు దక్కాయి. ఇక రెండో రోజు శుక్రవారం ఆటలో జోరు మీదున్న స్మిత్‌ను ఆరంభంలోనే కట్టడి చేయడంతో పాటు మిగతా వికెట్లను కూడా వేగంగా తీయాల్సి ఉంటుంది. లేకుంటే ఆసీస్ భారీ స్కోరును అడ్డుకోవడం కష్టమే.కాన్‌స్టాస కేక..19 ఏళ్లకే టెస్టు జట్టులో చోటు దక్కించుకున్న ఓపెనర్ సామ్ కాన్‌స్టాస అరంగేట్రం మ్యాచ్‌లో అదరగొట్టాడు. భారత బౌలర్లను దీటుగా ఎదుర్కోగలడా? అనే సందేహాలు వ్యక్తమైనా.. బరిలోకి దిగాక అతడి జోరును చూసి క్రికెట్ పండితులే ఆశ్చర్యపోవాల్సి వచ్చింది. అపార అనుభవజ్ఞుడిలా అతడు ఆడిన షాట్లకు ఎంసీజీలో ప్రేక్షకులు ఫిదా అయ్యారు. తాజా సిరీసలో భారత స్టార్ పేసర్ బుమ్రాను ఎదుర్కొనేందుకు ఆసీస్ బ్యాటర్లు అష్టకష్టాలు పడుతుండగా.. కాన్‌స్టాస మాత్రం అతడిని ఓ సాధారణ బౌలర్‌గా మార్చివేశాడు. తాను ఎదుర్కొంటోంది ప్రపంచ అగ్రశ్రేణి బౌలర్‌నన్నే ఒత్తిడి, జంకు ఏమాత్రం లేకుండా స్కూప్, రివర్స్ స్కూప్ షాట్లతో అతనాడిన తీరు భారత జట్టును షాక్‌కు గురిచేసింది. ఇంకా క్రీజులో కుదురుకోకముందే ఇన్నింగ్స్ ఏడో ఓవర్‌లో అతడు ఇదే తరహాలో వికెట్ల వెనకాల 4,6,4 బాది అవాక్కయ్యేలా చేశాడు.

# నల్ల బ్యాండ్లు ధరించి నివాళులర్పించిన టీమ్ ఇండియా.. కారణమిదే



ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో భారత్ ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు తలపడుతున్నాయి. ఈ టెస్టు రెండో రోజు భారత జట్టు ఆటగాళ్లు ఎడమ చేతికి నల్ల బ్యాండ్ కట్టుకుని మైదానంలోకి వచ్చారు. అయితే టీమ్ ఇండియా ఆటగాళ్లు అలా ఎందుకు చేశారో ఇక్కడ చూద్దాం. 92 ఏళ్ల భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ వయో సంబంధ సమస్యలతో గురువారం రాత్రి 9.51 గంటలకు కన్నుమూశారు. విషయం తెలుసుకున్న టీమ్ ఇండియా ఆటగాళ్లు ఆయనకు నివాళులు అర్పిస్తూ చేతికి నల్ల బ్యాడ్జీలు ధరించారు.మరోవైపు క్రీడా ప్రముఖులు కూడా..మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త. 2004 నుంచి 2014 వరకు దేశ ప్రధానిగా ఉన్నారు. ఆయన మరణంపై, టీమ్ ఇండియా బ్లాక్ బ్యాండ్ ధరించి మైదానంలో ఆడటానికి బయలుదేరినప్పుడు నివాళులర్పించింది. మరోవైపు క్రీడా ప్రపంచంలోని అనేక మంది ఇతర ఆటగాళ్ళు కూడా ఆయనకు సోషల్ మీడియా వేదికగా నివాళులర్పించారు. వారిలో వీరేంద్ర సెహ్వాగ్, హర్భజన్ సింగ్, యువరాజ్ సింగ్ సహా పలువురు ఉన్నారు. గొప్ప ఆర్థికవేత్త, దేశానికి రెండుసార్లు ప్రధానిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ మరణంతో యావత్ దేశం శోకసంద్రంలో మునిగిపోయింది.బాక్సింగ్ డే టెస్టులో ఇక బాక్సింగ్ డే టెస్టులో ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు ఆరు వికెట్లకు 311 పరుగులు చేసింది. జట్టులోని నలుగురు స్టార్టింగ్ ప్లేయర్లు అద్భుత ప్రదర్శన చేసి యాభై పరుగులు చేశారు. మ్యాచ్ తొలి రోజు భారత్ తరపున ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ ట్రోఫీ సిరీస్ ప్రస్తుతం 1-1తో సమమైంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా 295 పరుగుల తేడాతో విజయం సాధించింది.స్మిత్ టెస్టుల్లో 34వ సెంచరీ సాధించాడు స్టీవ్ స్మిత్ తన టెస్టు కెరీర్‌లో 34వ సెంచరీని పూర్తి చేశాడు. భారత్‌తో టెస్టుల్లో స్మిత్‌కి ఇది 11వ సెంచరీ. ప్రస్తుతం ఆయన పేరు మీద 10 సెంచరీలు ఉండగా, విరాట్ కోహ్లీ 9 సెంచరీలతో రెండో స్థానంలో ఉన్నాడు. అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా జట్టు ఎదురుదాడికి దిగి 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో ఇరు జట్ల మధ్య జరిగిన మూడో టెస్టు డ్రాగా ముగిసింది.

## మోక్షజ్ఞ రెండో మూవీ.. క్రేజీ అప్డేట్ ఇచ్చిన స్టార్ ప్రొడ్యూసర్



టాలీవుడ్ నటసింహం నందమూరి బాలకృష్ణ వారసుడు నందమూరి మోక్షజ్ఞ.. సినీ ఇండస్ట్రీలో ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. హనుమాన్ మూవీతో ఒక్కసారిగా లైమ్ లైట్‌లోకి వచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తన డెబ్యూ మూవీ చేస్తున్నారు మోక్షు. ఇప్పటికే ఆయన బర్త్ డే సందర్భంగా అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చేసింది. సెప్టెంబర్ లో మోక్షజ్ఞ ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేయగా.. అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. భారతీయ పురాణ ఇతిహాసాల బ్యాక్ డ్రాప్ తో సినిమా ఉంటుందని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. బాలయ్య కీలక పాత్ర పోషిస్తున్నారని తెలుస్తోంది. అయితే డిసెంబర్ 5వ తేదీన మోక్షు డెబ్యూ మూవీ పూజా కార్యక్రమాలు జరగాల్సి ఉన్నా.. అవ్వలేదు. ఆ సమయంలో పలు రూమర్లు చక్కర్లు కొట్టగా.. మోక్షజ్ఞకు హెల్త్ బాలేదని అందుకే పూజా కార్యక్రమాలు జరగలేదని బాలయ్య తెలిపారు. త్వరలోనే జరుగుతాయని చెప్పారు. అయితే మోక్షజ్ఞ రెండో మూవీ ఫిక్స్ అయిపోయినట్లు కొద్ది రోజులుగా జోరుగా ప్రచారం జరుగుతోంది. ఎలాంటి ప్రకటన రాకపోయినప్పటికే నిజమేనని నెటిజన్లు అంటున్నారు. రీసెంట్ గా లక్కీ భాస్కర్‌తో సూపర్ హిట్ అందుకున్న వెంకీ అట్లూరి డైరెక్షన్ లో మోక్షజ్ఞ నటించనున్నారని తెలుస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ.. వెంకీ అట్లూరి– మోక్షజ్ఞ సినిమాను గ్రాండ్ గా నిర్మించనున్నారని టాక్ వచ్చిన విషయం తెలిసిందే.

## పరిపూర్ణత ఉందనడానికి శ్వేతా తివారీ శైలి నిదర్శనం

శ్వేతా తివారీ బహుముఖ భారతీయ నటి మరియు మోడల్. ఆమె వినోద పరిశ్రమపై గణనీయమైన ప్రభావాన్ని చూపింది. ఆమె పనిలో హిందీ సినిమాలు మరియు టెలివిజన్ రెండూ ఉన్నాయి. శ్వేత ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్‌లో జన్మించింది. చిన్న వయసులోనే అందరి దృష్టిలో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. దీంతో కెరీర్‌లో ఎన్నో విజయాలు సాధించింది. కొన్నేళ్లుగా ఆమెకు విపరీతమైన అభిమానులను సంపాదించుకుంది. టెలివిజన్ ధారావాహిక కసౌతి జిందగీ కేలో ప్రేరణ పాత్రను పోషించడం ఆమె ప్రధాన పురోగతిలో ఒకటి. ఈ కార్యక్రమం 2001 నుండి 2008 వరకు ఎనిమిదేళ్లపాటు ప్రసారమైంది. శ్వేత నటన ఆమెకు విస్తృత గుర్తింపును తెచ్చిపెట్టింది. ఆమె ఇంటి పేరుగా మారింది మరియు ప్రేక్షకుల నుండి అపారమైన ప్రేమను పొందింది. ఈ సమయంలో ఆమె పాత్ర ఒక ఐకానిక్ ఫిగర్ అయింది. శ్వేతా తివారీ అనేక ఇతర టెలివిజన్ షోలు మరియు చిత్రాలలో కూడా కనిపించింది. ఆమె బలమైన స్క్రీన్ ప్రెజెన్స్ మరియు నటనా నైపుణ్యాలకు ప్రసిద్ధి చెందింది. కొన్నేళ్ళుగా ఆమె వైవిధ్యమైన పాత్రలను పోషించింది. ప్రతి పాత్ర ఆమె అద్భుతమైన ప్రతిభను మరియు బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తుంది. తాజాగా, శ్వేత తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొత్త ఫోటోను షేర్ చేసింది. ఈ చిత్రంలో, ఆమె తన సొగసును హైలైట్ చేసే మెరిసే దుస్తులను ధరించింది. ఈ ఫోటో కూడా ఆమె అభిమానులను ప్రేమలో పడేలా చేసింది.




# మాకేం సమస్యలు ఉండవన్న పూనమ్..



నటి పూనమ్ కౌర్.. ఎప్పటికప్పుడు సోషల్ మీడియా పోస్టులతో ట్రెండింగ్ లో ఉంటారన్న విషయం తెలిసిందే. పలు సమస్యలు, సామాజిక అంశాలపై ఆమె తన గొంతు వినిపిస్తుంటారు. తన కామెంట్స్‌తో వైరల్ అవుతుంటారు ఒక్కోసారి ఆమె ట్వీట్స్ వివాదాస్పదంగా మారుతుంటాయి. తాజాగా ఎక్స్ లో మరో పోస్ట్ పెట్టారు పూనమ్ కౌర్. మహిళలెవరూ సీఎం సమావేశానికి వెళ్లేంత ముఖ్యమైన వ్యక్తులుగా పరిగణించబడలేదని పూనమ్ కౌర్ అన్నారు. ఎందుకంటే మహిళలకు ఎలాంటి సమస్యలు ఉండవని వ్యంగ్యంగా మాట్లాడారు. వ్యాపార లేదా ఇతర విషయాల్లో హీరోలకు సమస్యలు వచ్చినప్పుడు ఇండస్ట్రీ అంతా సపోర్ట్‌గా నిలబడుతుందని పూనమ్ వ్యాఖ్యానించారు. అదే సమయంలో మహిళకు ఒక్క సమస్య కూడా ఉండదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అయితే పూనమ్ కౌర్ పోస్ట్.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టాలీవుడ్ ప్రముఖులు జరిపిన భేటీని ఉద్దేశించినదేనని క్లియర్‌గా తెలుస్తుంది. దీంతో ఆమె పోస్ట్ వైరల్‌గా మారగా.. ఒక్కొక్కరు ఒక్కోలా స్పందిస్తున్నారు. తమ అభిప్రాయాలు చెబుతున్నారు. అయితే ఇన్‌స్టా స్టోరీలో సీఎం రేవంత్ రెడ్డి పేరును ప్రస్తావించారు పూనమ్. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన సామాన్య మహిళ రేవతి గురించి చాలా బాధపడుతున్నారని అన్నారు. కానీ మీటింగ్‌లో ఒక్క మహిళ కూడా లేరేంటని అడగలేక పోయారని వ్యాఖ్యానించారు. ఇప్పుడు పూనమ్ పోస్టులు వైరల్ అయ్యాయి. ఇక హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఉన్న పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి తో టాలీవుడ్‌కు చెందిన సుమారు 50 ప్రముఖులు భేటీ అయిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ముందు సినీ పెద్దలు.. కొన్ని కీలకమైన ప్రతిపాదనలు ఉంచగా.. సర్కార్ కూడా కొన్ని ప్రతిపాదనలు ఉంచింది. వివిధ సూచనలు కూడా చేసింది. అయితే ఆ సమావేశానికి హీరోల్లో వెంకటేష్, నాగార్జున, శివ బాలాజీ, కిరణ్ అబ్బవరం, సిద్ధు జొన్నలగడ్డ తదితరులు వచ్చారు. నిర్మాతల్లో నాగ వంశీ, నవీన్, రవిశంకర్, దానయ్య పలువురు హాజరయ్యారు.

---

### ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత
## శ్రీ జనార్ధన స్వామి వారికి లక్ష తులసి అర్చన



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ధనుర్మాసం సందర్భంగా నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారికి శుక్రవారం లక్ష తులసీ అర్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు అంగర రంగాచార్యులు, అంగర భగవాన్ ల ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హెూమాలు అనంతరం లక్ష తులసి అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నవ జనార్ధన ఆలయాల్లో నాల్గవ ఆలయమైన ఆలమూరు శ్రీ జనార్ధన స్వామి వారు అభయ ముద్రతో భక్తులను అనుగ్రహిస్తూ ఉంటారు. నారద మహర్షి ప్రతిష్ఠితమైన ఈ క్షేత్రంలో స్వామివారిని దర్శించుకోవడానికి ధనుర్మాసంలో ఎక్కడెక్కడ నుంచో భక్తులు తరలి రావడం ఆనవాయితీ.

### ఆరు నెలల పదిహేను రోజులు
## జైలుశిక్ష : ఆలమూరు యస్ఐ

**మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి కి ఆరు నెలల పదిహేను రోజుల జైలు శిక్ష**



**కొత్తపేట ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** వాహన తనిఖీల లో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుచున్న ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని ఆలమూరు యస్ ఐ అశోక్ అదుపులోనికి తీసుకొని మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరచగా,ఆలమూరు కోర్టు మేజిస్ట్రేట్ అయిన ఎల్ ప్రవీణ్ కుమార్ అతనికి ఆరునెలల పదిహేను రోజులు జైలు శిక్ష విధించినారు అని ఆలమూరు యస్ ఐ తెలియపరచినారు ఇక మీదట కొత్త చట్టాల ప్రకారం శిక్షలు విధించడం జరుగుతుందని వాహనదారులకు ఆలమూరు యస్ ఐ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, అదే విధముగా హెల్మెట్ ను తప్పని సరిగా ధరించాలని,తమ కోసం ఇంటి వద్ద భార్య,పిల్లలు తల్లితండ్రులు ఎదురుచూస్తూ ఉంటారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని వాహనదారులకు సూచించారు.

### రైతులకు ఏ సమస్య వచ్చినా
# రెవిన్యూ అధికారులు అందుబాటులో ఉంటారు

**- కొత్తపేట ఆర్డీవో పి శ్రీకర్ - రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట ఆర్డీవో పి. శ్రీకర్ కోరారు. శుక్రవారం పెనికేరులో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతుల నుంచి వినతులు స్వీకరించారు. రైతులకు ఏ సమస్య వచ్చినా రెవిన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామంలో పంట కాలువలో గృహ వ్యర్థాలు మురుగునీరు కలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని కాలువ శివారు భూములకు సాగునీరు అందే లా చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. ఈ అంశంపై మురుగు నీటి పారుదల ఏఈ సుబ్రహ్మణ్యంతో మాట్లాడుతూ వెంటనే సమస్య ను పరిష్కరించమని అన్నారు. ఎస్సీ ఏరియాలో పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు అధికారులను ఆదేశించారు. గ్రామంలో శుక్రవారం జరిగిన సదస్సుకు సంబంధించి రీ సర్వేకు సంబంధించి 8 పిటిషన్లు రైతుల నుంచి అందాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో ఆదేశించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. కార్యక్ర మంలో తాసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు, డిప్యూటీ తాసిల్దార్ సుబ్బరాజు, సర్వేయర్లు రెవిన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సామాన్యుడుపై మోగిన ఛార్జిల మోత..

**- ఇచ్చిన హామీలు మరిచారా... - సంపద సృష్టిస్తున్నారా ? సంపాదించుకుంటున్నారా ?**
**- సామాన్యుడికి అందని ద్రాక్షగా మారిన ఇసుక... - విద్యుత్ చార్జీల పెంపుపై వైసిపి నిరసన**
**- సబ్ స్టేషన్ వద్ద ధర్నా... - తోట నేతృత్వంలో భారీ నిరసన ర్యాలీ**



**లమండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సామాన్యులపై విద్యుత్ చార్జీల మోత మోగించారని మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆద్వర్యంలో శుక్రవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. తొలుత మండపేట వైసిపి ప్రధాన కార్యాలయం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. రాజారత్న, కరాచీ, కలువపువ్వు సెంటర్, రథం సెంటర్, తహసిల్దార్ కార్యలయం మీదుగా మారేడుబాక జంక్షన్ వద్ద ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రగా మారేడుబాక విద్యుత్ సబ్ స్టేషన్ కు450కి పైగా భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. అక్కడ విద్యుత్ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం గా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం ప్రజలపై పెను భారం మోపిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి, వైసిపి నాయకులు రెడ్డి రాధా కృష్ణ, వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, కర్రీ పాపారాయుడు, దూలం వెంకన్నబాబు, టౌన్ వైసిపి అధ్యక్షుడు ముమ్మిడివరపు బాపిరాజు, షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా, వైసిపి ముస్లిం మైనార్టీ ప్రెసిడెం షేక్ గౌస్ మొహిద్దిన్ , జె సి ఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, ఎంపిపి వుండమట్ల వాసు, నాయకులు వల్లూరి రామకృష్ణ, పలువేల సుధాకర్, పోలమల సత్తిబాబు, సాధనల శివ భగవాన్, శెట్టి నాగేశ్వరరావు, మందపల్లి రవికుమార్, మరిసెట్టి సత్యనారాయణ, సిరిపురపు శ్రీనివాస్, మూడు మండలాల ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జొన్నాడలో విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు

**ఒకరిపై కేసు నమోదు**



**కొత్తపేట ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో శుక్రవారం సాధారణ తనిఖీలు నిర్వహించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యుత్ శాఖ విజిలెన్స్ ఏడి మురళి, ఏఈ భరత్ కుమార్ నేతృత్వంలో దాడులు చేపట్టమన్నారు. గ్రామంలో ఇంటింటికీ తనిఖీలు చేపడుతూ మీటర్లు ఉన్నాయా? పెండిగ్ బిల్లులు, ఎక్కడైనా విద్యుత్ చౌర్యం చేస్తున్నారా? అనే విషయాలపై అధికారులు తనిఖీలు చేసామన్నారు. ఈ తనిఖీలలో ఒకరిపై కేసు నమోదు చేసామన్నారు. తనిఖీలలో విద్యుత్ చౌర్యనికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేశారో లేక అపరాధ రుసుము విధించారో సమాచారం తెలియపరచకుండా అక్కడ నుండి అధికారులు వెళ్లిపోవడం విశేషం. ఈ విషయంపై స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలిపిన
## కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** శుక్రవారం ఉదయం అమలా పురం గడియారం సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రధాని పద్మవిభూషణ్ డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేసినారు. నాయకులు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ 10 సంవత్సరాల కాలంలో ఆధార్ ఉపాధి హామీ తెలంగాణ ఏర్పాటు, జ్ఞానం మూర్తిభవించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో అమలాపురం కోఆర్డినేటర్ అయితాబత్తుల సుభాషిణి, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముషిణి రామకృష్ణ రావు, నిమ్మకాయల ప్రసాద్, పేరి శర్మ, దేవరపల్లి రాజేంద్ర బాబు, సుగ్గ ప్రసాద్, మొల్లేటి వెంకటేశ్వరరావు, పులుసుగంటి ప్రకాష్, అయితాబత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com